# కరీంనగర్ వార్త



శనివారం 1, అక్టోబర్ 2022 | 16 పేజీలు


## సద్దుల బతుకమ్మ వేడుకలకు
# గవర్నర్ తమిళసై రాక



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలో నేడు జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ తమిళసై రానున్నారు. గవర్నర్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ రాజ్‌భవన్ నుండి కలెక్టర్ కార్యాలయానికి అందింది. నేడు సాయంత్రం బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ పాల్గొంటారు. రాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని హైదరాబాద్ తిరుగు ప్రయాణం అవుతారు.

## కరీంనగర్‌కు
# కళా తోరణం



- కళాకారులతో సందడిగా కరీంనగర్
- అట్టహాసంగా ప్రారంభమైన వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసిన స్పీకర్ పోచారం, మంత్రి గంగుల

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:**
కరీంనగర్‌కు కళోత్సవ వైభవం వచ్చింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ కళోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ కళాకారులతో సందడిగా మారింది. కార్యక్రమానికి ముందు ఒల్లాల వాణి ఆలపించిన ఏ తల్లి పిల్లాడో.. అంటూ ముఖ్యమంత్రి రాష్ట్రానికి చేసిన సేవలను కీర్తిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో తెలంగాణ ఫేమ్ శివజ్యోతి (సావిత్రి) సభను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, మేయర్ వై.సునీల్‌రావు, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, అదనపు కలెక్టర్లు శ్యాం ప్రసాద్‌లాల్, గరిమా అగర్వాల్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు.



2 లో..

## 77 ఆసుపత్రులకు
# నోటీసులు జారీ

- అనుమతులు లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



8వ పేజీలో...

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా చికిత్సలు అందిస్తున్న ఆసుపత్రులపై దాడులు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, డెంగ్యూ, గర్భిణీ స్త్రీల నమోదు అంశాలపై జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు పొందకుండా అర్హతలు లేని వారు ప్రాక్టీసు చేస్తున్న వారిని గుర్తించి దాడులు నిర్వహించడంతో పాటు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## సమావేశాలకు రారు...
# సమస్యలు పరిష్కారం కావు..!

- ఎమ్మెల్యే ఆదేశించినా మారని అధికారుల తీరు
- మొక్కుబడి సభలపై మూతి విరుస్తున్న సభ్యులు

**మల్యాల, ప్రభాత వార్త:**
గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, ఎంపిటిసిలు తమ గ్రామ సమస్యలను ప్రతి 3 నెలలలోపు జరిగే మండల సభలో అధికారుల దృష్టికి తీసుకువస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న మండల సభల లక్ష్యం నీరుగారిపోతుంది. మల్యాల మండల పరిషత్ సర్వ సభ్యుల సమావేశంకు పూర్తిస్థాయి అధికార యంత్రాంగం హాజరు కాకపోవడం వల్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి కాదు కదా... కనీసం డివిజన్ స్థాయి అధికారులు కూడా మీటింగ్‌కు రాకపోవడం, తమ సమస్యలు పరిష్కరించే నాథుడు లేడని వారు పేర్కొంటున్నారు. పలు శాఖల ప్రగతి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి సమస్యలు తదితర అంశాలపై సభలో చర్చకు వస్తే వాటికి కనీసం మండలంలో ఉన్న అధికారులే ఆ కింది స్థాయి అధికారులు సమాధానం ఇవ్వడం సభ్యులకు సంతృప్తి కలిగించడం లేదు. ఇక్కడ పనిచేసే మండల అధికారులే మీటింగ్‌కు రావడం వల్ల గ్రామాల్లో నెలకొన్న ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరకడం లేదని, దీనివల్ల అభివృద్ధి చేయలేక తాము ప్రజల ముందు సమాధానం చెప్పలేకపోతున్నామని పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల మీటింగ్ అంటే కేవలం మండలంలో పనిచేసే కొన్ని శాఖల అధికారులే హాజరు కావడం, వారు చెప్పే ఎజెండా అంశాలను చదివి సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు అధికారులు లేకపోవడం వల్ల దీర్ఘకాలికంగా ప్రభుత్వ పరంగా పరిష్కారం దొరకడం లేదని, అలాంటప్పుడు మీటింగ్‌కు వచ్చి ఏం ప్రయోజనమని కూడా వారు ప్రశ్నిస్తున్నారు.

# కరీంనగర్‌కు కళా తోరణం

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆరు నిమిషాల పాటు సాగిన క్రాకర్ షో వీక్షకులను కనువిందు చేసింది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు కళాకారులు మిట్టపల్లి సురేందర్, మధుప్రియ, మౌనిక యాదవ్, బుల్లెట్ భాస్కర్, నరేష్, జోగుల వెంకటేష్, శ్రీకాంత్, చంద్రవ్వ, కొమురవ్వలను పరిచయం చేశారు. కార్యక్రమానికి ప్రారంభనృత్యం జిల్లా కేంద్రానికి చెందిన సంగెం రాధాకృష్ణ బృందం బతుకమ్మ నృత్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి సినీతారలు తరుణ్, శ్రీకాంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఇజ్రాయెల్, అండమాన్ నికోబార్‌కు చెందిన కళాకారుల నృత్యాలు అలరించాయి. ఈ సంధర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశ విదేశాల నుంచి కళాకారులను ఆహ్వానించి కళను ప్రోత్సహిస్తున్న మంత్రి గంగుల కమలాకర్‌కు అభినందనలు తెలిపారు. పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. తెలంగాణలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అప్పుడే సాధించుకున్న తెలంగాణ కల సార్ధకమవుతుందన్నా. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటుందన్నారు. కలలను ప్రోత్సహించే వ్యక్తుల్లో



నేను ముందుంటానని వెల్లడించారు. తెలంగాణ బిడ్డలుగా పుట్టినందుకు అందరూ గర్వించాలన్నారు. కళలను, కళాకారులను ప్రోత్సహించాలన్నారు. సినీ హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ అంటేనే కళాకారులకు అడ్డా అని, కళలను ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. త్వరలో సినీతారలతో క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హీరో తరుణ్ మాట్లాడుతూ కరీంనగర్ రావడం ఇదే మొదటిసారి అని, మీ అభిమానం మరిచిపోలేనని ఆనందం వ్యక్తం చేశారు.





# సమావేశాలకు రారు... సమస్యలు పరిష్కారం కావు..!

మొదటి పేజీ తరువాయి

ప్రతిసారి జరిగే మీటింగ్‌లో అధికారులు పొంతన లేని సమాధానాలు, ఉన్నతాధికారులు గైర్హాజర్, గత మీటింగ్‌లో అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోవడం వంటి అంశాల పట్ల సభ విధి విధానాలు పక్కతోవ పడుతున్నాయని వారు అంటున్నారు. మండల స్థాయిలో పనిచేసే అధికారులు అప్పటి సమాధానాలు మళ్ళీ ఇస్తే మీటింగ్ జరిగి ఏం లాభం అని అంటున్నారు. **ఎమ్మెల్యే ఆదేశించిన మారని అధికారుల తీరు...:** మండల సభలకు హాజరు కాని వివిధ శాఖల అధికారులపై ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఖచ్చితంగా అన్ని శాఖల అదికారులు సమావేశాలకు హాజరు అయ్యేటట్లు సంబంధిత ఎంపిడివో బాధ్యత తీసుకోవాలని, ఇటువంటి సమస్యల పునరావృతం కాకూడదని, మీటింగ్‌లకు తప్పనిసరిగా హాజరయ్యేటట్లు చూడాలని స్వయానా చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ కూడా పలు సందర్భాల్లో మండల ఎంపిడివోను ఆదేశించినప్పటికి ఫలితం లేదని పలువురు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే మాత్రం సభకు హాజరై ఆయనే అన్ని తానై ప్రసంగించడం బాగానే ఉన్నా, సమస్యను పరిష్కరించాల్సిన క్షేత్రస్థాయి అధికారులు ఆపై అధికారులు స్పందించకపోతే ఫలితం ఏంటి అని కూడా సభ్యులు ప్రశ్నిస్తున్నారు. పనులు, నిధుల మంజూరు విషయం అటు నుంచి కనీసం సమస్యలను స్పందించే అధికారం లేని అధికారులు కొందరు కేవలం మీటింగ్‌కు హాజరై చేతులు దులుపుకుంటున్నారని కూడా విమర్శలు వస్తున్నాయి. మండల సభ నియమ నిబంధనలకు అధికారుల తీరు, సభ్యులు ప్రశ్నలు సమాధానాలు సభ నిర్వహణపై ఇప్పటికైనా స్పందించి సభకు అన్ని శాఖల జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

### పై అధికారులు రాకుండా మీటింగ్‌తో లాభం ఏమిటి..?

**మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్**



మండల పరిధీలో పనిచేసే అధికారులే సమావేశంకు వచ్చి తమ ఎజెండా చదివి వెళ్ళిపోతున్నారు. తాము అడిగే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం కూడా దొరకడం లేదని, సమస్య తమ పరిధీలోకి రాదని, అధికారులు జవాబు చెప్పడం వల్ల మీటింగ్ వల్ల ప్రయోజనం లేకుండా పోతుంది, వివిధ శాఖల డివిజన్ జిల్లా స్థాయి అధికారులు వస్తే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

### మీటింగ్‌ను నామమాత్రంగా జరుపుతున్నారు

**బలవంతపూర్ ఎంపిటిసి సంఘని రవి**



ఎన్నో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం దొరుకుతుందనుకుంటే మండల సభలో ఏమాత్రం పరిష్కారం కావడం లేదు. ప్రతిసారి అధికారుల తీరును సభలో నిలదీయడం పరిపాటయింది. రెవెన్యూ, నీటిపారుదల, అర్ అండ్ బి, వ్యవసాయం, విద్యా, ఉపాధీ హామీ, మెడికల్, పంచాయితీ రాజ్, మిషన్ భగీరథ, విద్యుత్, అంగన్‌వాడీ వంటి ఎన్నో కీలకమైన శాఖల డివిజన్ జిల్లా అధికారులు ముఖ్యమైన అధికారులు వస్తేసే గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించటానికి వీలుంటుంది. మండల సమావేశానికి వివిధ శాఖల అధికారులను సమావేశానికి విధిగా హాజరు అయ్యేలా చూడావాల్సిన ఎంపిడివో నిర్లక్ష్యం మూలంగా సభకు కేవలం సభ్యులు, స్థానిక మండల అధికారులే హాజరు కావడం వల్ల సభ ప్రాధాన్యత నీరుగారిపోతుంది. ఇప్పటికైనా మండల అభివృద్ధికి సంబంధిత జిల్లా డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరైనట్లు చర్యలు తీసుకుంటే మంచిదని ఆయన అన్నారు.

# ఆడబిడ్డలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**ఆడబిడ్డల సంతోషమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు**

**బతుకమ్మ పండుగ సందర్బంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కానుక బతుకమ్మ చీర**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



తెలంగాణ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బీర్‌పూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఆడబిడ్డలకు 1549 బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం పలు గ్రామాలకు చెందిన 13 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 3.64 లక్షల రూపాయల విలువగల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ భాందవుడు కెసిఆర్, ఆడబిడ్డల సంతోషమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కానుక బతుకమ్మ చీర, రేషన్ కార్డు ఉండి 18 సంవత్సరాలు నిండిన మహిళలకు బతుకమ్మ చీరలు ఇస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో 750 జిల్లాలు ఉంటే జగిత్యాల జిల్లాకు రెండవ ర్యాంకు రావడం చాలా ఆనందదాయకం అని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడం ప్రతిఒక్కరి భాధ్యత అని అన్నారు. తడి, పొడి చెత్త వేరుచేయడం, ప్లాస్టిక్ నివారణ ద్వారా పరిశుభ్రత సాధ్యం అని తెలిపారు. రాష్ట్రంలో 12 వేల 600 గ్రామాలు ఉంటే ఆయా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి గారిదేనని పేర్కొన్నారు. బీర్‌పూర్ మండలం సస్య శ్యామలంగా ఉండటానికి రోళ్ల వాగు ప్రాజెక్ట్ నిర్మాణానికి 136 కోట్లతో జీఓ కూడా తీసుకువచ్చామని, గతంలో 13 లక్షలు నిదులు కేటాయించిన దాఖా లాలు లేవని అన్నారు. సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని, ఆరోగ్యశ్రీ సేవలు పెంచి నాణ్యమైన వైద్యం అందజేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్ప రమేష్, ఎంపిపి రమేష్, కెడిసిసి జిల్లా మెంబర్ రామ్ చందర్‌రావు, జిల్లా రైతు బందు సమితి సభ్యులు కోలుముల రమణ, మాజీ జెడ్పిటిసి శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్, మండల రైతు బందు సమితి కన్వీనర్‌లు రాజేశం, కోల శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్, ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు, గంగాధర్, ఉపసర్పంచ్ హరీష్, గ్రామశాఖ అధ్యక్షుడు సుధాకర్, ఎంపిడిఓ మల్లారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# ఎల్‌ఐసీ ఏజెంట్ల ఒక రోజు దీక్ష విజయవంతం

**దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆల్ ఇండియా ఏజెంట్ల సంఘ అధ్యక్షులు**

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎల్‌ఐసీ పాలసీదారులకు అందించే సేవల్లో పలు మార్పులు, నిర్ణయాలు చేస్తు, ఎల్‌ఐసీ ఏజెంట్ల వ్యవస్థను సైతం నిర్వీర్యం చేస్తున్న ఐఆర్‌డీఏను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా జేయేసీ పిలుపు మేరకు శుక్రవారం బ్రాంచీ ఆవరణంలో రెస్ట్ డే పేరుతో ఏజెంట్లు ఒక రోజు దీక్ష చేసి నిరసన తెలిపారు. ఈ దీక్ష శిబిరాన్ని ఆల్ ఇండియా ఎల్‌ఐసీ ఏజెంట్ల సంఘ అధ్యక్షులు, లియాఫీ ప్రెసిడెంట్ సింగాపురం శ్రీనివాస్ సందర్శించి ఏజెంట్లలో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌ఐసీని నిర్వీర్యం చేసే విధంగా ఐఆర్‌డీఏ పనిచేస్తుందని, పాలసీదారులకు సేవల్ని అందించే విషయంలో పలు మార్పులు తీసుకురాబోతుందని, పాలసీదారులు చెల్లించే ప్రీమియంపై జీఎస్టీ, సర్వీస్ ట్యాక్స్, తీసుకున్న లోన్‌పై వడ్డీ తగ్గించాలని తాము ఐఆర్‌డీఏతో పోరాటం చేస్తున్నామని అన్నారు. 1956లో చట్టం అయినప్పటి నుండి ఎల్‌ఐసీ సంస్థ ప్రభుత్వ పెట్టుబడుల్లో తన వాటాను అందిస్తు, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తున్న సంస్థను నిర్వీర్యం చేసే ఐఆర్‌డీఏ కుట్ర దౌర్భాగ్యం అని, ఏజెంట్ల ఆర్దిక మనుగడను కూడా దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఐఆర్‌డీఏ తీసుకోబోయే కొత్త నిర్ణయాలతో దేశంలోని 13లక్షల మంది ఏజెంట్లకు నష్టం వాటిల్లే విధంగా ఉందని, దీనిని మనందరం ఎదిరించి పోరాటం చేసే సమయం ఆసన్న మైందని అన్నారు. దీనికి ప్రతి ఏజెంట్ పోరాటం చేసే సమయం ఆసన్న మైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసీ ఏజెంట్ల సంఘ కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు గట్టు రాజయ్య, ప్రధాన కార్యదర్శి రంగారావ్, కోశాధికారి వెంకటేశ్వర్లు, లియాఫీ మహిళా లీడర్ సీత, లియాఫీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్‌రావు, హుస్నాబాద్ బ్రాంచీ అధ్యక్షులు బాపురావ్, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, కోశాధికారి కొమురెల్లి, ఏజెంట్లు ప్రేమ్‌కుమార్, ఎల్ రాములు, వెల్ది శ్రీనివాస్‌రావు, కర్ర దామోదర్, గట్టు రాములు, లింగారెడ్డి, గంట సమ్మయ్య, రామాచారి, ఏవివి రెడ్డి, భూపతి వీరన్న పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ జన్మదిన వేడుకలు

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ 57వ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం రోజున మండల కేంద్రంతో బాటు వివిధ గ్రామాల్లో, దేవాలయాల్లో జన్మదిన వేడకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఎమ్మెల్యేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్నారు. సుందరగిరిలోని వెంకటేశ్వర ఆయంలో కూడా అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పేరుమీద అర్చనలు చేయించి, తమ నాయకుడు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరో కొంత మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంనకు స్వయంగా వెళ్ళి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, జంగ వెంకటరమణారెడ్డి, బేతి రాజిరెడ్డి, సాంబారి కొమురయ్య, బెజ్జంకి లక్ష్మన్, రామోజు కృష్ణమాచారి, మంకు శ్రీనివాస్‌రెడ్డి, తాళ్ళపెల్లి సంపత్, అనుమాండ్ల సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, వివిధ విభాగాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ వెంటనే క్షమాపణ చేప్పాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



గాదరి కిషోర్ అర్ఎస్ ప్రవిణ్‌పై చేసిన అనుచిత వాఖ్యలపై వెంటనే క్షమాపణ చేప్పాలని బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి అంకని బాను డిమాండ్ చేశారు.అర్ఎస్ ప్రవిణ్‌ని విమర్శించినందుకు బిఎస్పి జిల్ల ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్ అధ్వర్యంలో గాంధిచౌక్‌లో గాదరి కిషోర్ దిష్టి బోమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్బంగా బాను మాట్లాడుతూ అర్ఎస్ ప్రవిణ్ ని విమర్శించే స్థాయి నీకు లేదని అన్నారు.దోంగ ఇసుక ద్వారా సంపాదిస్తు బడా కంట్రాక్టర్‌ల దగ్గర కమిషన్లు తీసుకునే నీవు విమర్శించడం సరికాదని అన్నారు.అర్ఎస్ ప్రవిణ్ గురించి తెలవకుంటే తెలుసుకోవాలని అన్నారు.ఎంతో మంది విద్యార్ధులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎంతో కృషి చేశాడని అన్నారు.జన జీవన స్రవంతిలో కలిసేల చేసిన అధికారి అర్ఎస్ ప్రవిణ్ అన్నారు. వెంటనే క్షమాపణ చేప్పకుంటే పెద్ద ఎత్తున అందోళనలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి అబ్దుల్ నబి,మహేందర్,లింగంపెల్లి మధుకర్, జిల్లా నాయకులు దేవరాజ్,శ్రీనివాస్,నంద్యా నాయక్,నరేష్,అన్నల్‌దాసు బాను వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం వడ్కపూర్ గ్రామానికి చెందిన సాయికుమార్ విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు గ్రామ స్థులు తెలిపారు. గ్రామ స్థులు కథనం ప్రకారం మృతుడు కొన్ని సంవత్స రాలుగా సెంట్రింగ్ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. శుక్రవారం వెంకట్రావుపల్లెలో నిర్మిస్తున్న యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనికి వెళ్లిన సాయికుమార్ పిల్లర్స్‌కు రాడును అమరుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న లెవెన్ కె.వి విద్యుత్ తీగల తగలడంతో విద్యుత్ షాక్ గురయ్యాడు. వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య, ఒక సంవత్సరం పాప ఉన్నారు.నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## తండ్రీ కొడుకును బలిగొన్న అనారోగ్యం

### -వారం వ్యవధిలో ఇద్దరు మృతి
### -పొరండ్లలో విషాదం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

అనారోగ్యం వారం వ్యవధిలో తండ్రీ, కొడుకును బలి తీసుకుంది. ఈవిషాద ఘటన మండలంలోని పొరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర రాజయ్య(50)వారం క్రితం మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు నిర్వహించి ఏడు రోజులు గడిచిన అనంతరం శుక్రవారం రాజయ్య కుమారుడు కిన్నెర మహేష్(35)కామెర్ల వ్యాధితో మృతి చెందాడు. బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న వేళ ఒకే ఇంట్లో ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఇంటికి పెద్దదిక్కును కోల్పోయిన ఆకుటుంబానికి సర్పంచ్ రెడ్డి త్రివేణి అండగా నిలిచారు. దహన సంస్కరాలు నిర్వహించి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మహేష్‌కు ఇప్పటికే కూతురు ఉండగా ఇటీవలే మరో కూతురు పుట్టింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జ్యోతిష్మతిలో బతుకమ్మ వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

మండలంలోని రామకృష్ణకాలనీ పంచాయితీ పరిధిలో గల జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యా సంస్థల్లో చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరోక్కపూలతో బతుకమ్మను పేర్చిన విద్యార్థులు ఆడి పాడుతూ ఎంజాయ్ చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కొనియాడారు. అనంతరం జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జువాడి సాగర్‌రావు చేతుల మీదుగా విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతిగా రూ.25వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్.రావు, డాక్టర్ పీకె.వైశాలి, హెచ్ఓడి ప్రసన్నలత, పిడి వెంకటేశ్వర్‌రావు, మీడియా ఇంచార్జి విశ్వప్రకాష్‌బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేటలో కుంకుమ పూజలు

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**



వీర్నపల్లి మండలం రంగంపేట దుర్గాదేవి మండపంలో శుక్రవారం మహలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ పూజలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. వేదపండితులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

## ప్రవీణ్‌కుమార్‌కు క్షమాపణ చెప్పాలి

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వాఖ్యలను ఖండిస్తూ వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో శుక్రవారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్ అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రవీణ్‌కుమార్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గ కార్యదర్శి కొమురయ్య, మండల ప్రధానకార్యదర్శి గజ్జెల ప్రశాంత్, నాయకులు తిరుపతి, నర్సయ్య, లింగయ్య, రాజం తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాటు ప్రారంభం

**రామడుగు, ప్రభాతవార్త:**

మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో సర్పంచ్ కర్ర సత్యప్రసన్న



వెంకటరామిరెడ్డి ఆద్వర్యంలో దక్కలకుంటలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ విగ్రహాన్ని శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో కంటే ముందుగా బతుకమ్మ ఘాట్ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల సర్పంచును ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అభినందించారు. అనంతరం సర్పంచ్ కర్ర సత్యప్రసన్న గ్రామానికి హైమాస్‌లైట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి తొందరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసూదన్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్‌మెంబర్ రజబ్ అలీ, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, జవ్వాజి శేఖర్, నేరెళ్ల ఆంజనేయులు, కర్ర శ్యాం సుందర్‌రెడ్డి, నేరెళ్ల కవిత రాజు తదితరులున్నారు.

## కరీంనగర్ ఆర్టీసీ ఆర్ఎంకు సన్మానం

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**



విధి నిర్వహణ అత్యుత్తమ పనితీరు కనబరిచి రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకున్న ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎం ఖుస్రోషా ఖాన్‌ను ఆర్టీసీ ఉద్యోగులు శుక్రవారం పూలబొకే శాలువాతో సత్కరించారు. అనంతరం కరీంనగర్ జోన్‌లో ఉత్తమ డిపోగా ఎన్నికైన సంధర్బంగా కరీంనగర్ డిపో 1 మేనేజర్ భూపతిరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్సీ రీజినల్ కార్యదర్శి దొంత రాజయ్య, ఎన్.లచ్చిరాం నాయక్, రీజినల్ అధ్యక్షురాలు కమల, కారోగ ఇంచార్జి దుర్గన్న, ఎస్ఎన్ స్వామి, ఎం.రాజు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు



## రామగిరిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**రామగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



రామగిరి మండలంలోని మంథని ప్రధాన రోడ్డుపై శుక్రవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మంథని సీఐ గడిగొప్పుల సతీష్ ఆధ్వర్యంలో రామగిరి పోలీసులు నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెటీనరీకాలనీలోని మంథని ప్రధాన రోడ్డు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టారు. కాగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పలువురు పట్టుబడ్డారు. కాగా వారికి నేరుగా ఫైన్ విధించకుండా కోర్టుకు హాజరు పరుస్తామని సీఐ అన్నారు. అదే విధంగా మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు నడుపవద్దని సీఐ సతీష్ అన్నారు. మద్యం తాగి నడుపడం వల్ల సంబంధిత వాహనాదారుడికే ప్రమాదం కాకుండా, ఎదురుగా వచ్చే వాహనదారుకు ప్రమాదమని అన్నారు. ఈ తనిఖీల్లో రామగిరి ఎస్సై కటికె రవి ప్రసాద్,రామగిరి పోలీస్ స్టేషన్ సిబ్బందిలున్నారు.

## ఆలయానికి హుండీ బహుకరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని అతిపురాతమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయానికి పట్టణానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం రేగుల భూమానందం-బుచ్చమ్మ దంపతులు హుండీని బహుకరించారు. హుండీ దాతలను ఆలయ పక్షాన శేష వస్రా త్తలతో ఆలయ ఈఓ ఎం.విక్రమ్ సత్కరించగా అర్చకులు అశీర్వచనాలు అందజేశారు. ఈ కార క్రమంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు నీలి కాశీనాథం, బజ్జూరి వేణుగోపాల్, పిన్నంశెట్టి శ్రీనివాస్, గొడికె రాములు, అల్లాడి మహేష్, గొడ్డుబర్ల రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బందు పథకం తక్షణమే అమలు చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ బందు పథకం ప్రవేశపెట్టి ఒక్కొక్క బీసీ కుటుంబానికి రూ. 10లక్షలు తక్షణమే మంజూరీ చేయాలని బీసీ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. సంవత్సరం క్రిందట బీసీలు ఉద్యమించగా వచ్చే సంవత్సరం నుండి బీసీ బందు పథకం ప్రవేశపడుతామని ప్రకటించారని, ఇచ్చిన వాగ్దానం ప్రకారం బీసీ బందు పథకం ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, మనోహర్, ప్రవీణ్‌కుమార్ , సాయిరాం, రాజేందర్ రాజువేణు, శ్రీనివాస్, అనీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడ్ మండలం నర్సాపూర్ ముప్పిరితోట గ్రామాల్లో శుక్రవారం సర్పంచులు తంగేళ్ల స్వప్న కుమార్,ఐలయ్య యాదవులు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు తంగేళ్ల స్వప్న ఐలయ్యయాదవులు మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఆత్మగౌరవంతో బతుకమ్మ ఆడేందుకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను అందిస్తున్నాడు అన్నారు. తీరక్క పూలతో బతుకమ్మ పేర్చి ఆడే సంస్కృంతి ఒక్క తెలంగాణ రాష్టంలోనే ఉందన్నారు. మహిళలు సంతోషంతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,కార్యదర్శులు,సిఏలు డీలర్ కలువల శంకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యధిక గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే

**: ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**

రాయికల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చానా రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం దేశంలోనే అత్యధిక గురుకులాలు ఏర్పాటు చేసిన ఘతన కేసీఆర్‌కే దక్కిందని జగిత్యాల ఎమెమ్మల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని అల్లీపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతి బాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ.38లక్షల నిధులతో సీసీ డ్రైన్, ప్రహరీ గోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని, రాష్ట్ర ఏర్పాటు



తర్వాత విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై లక్షకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, గత ప్రభుత్వాలు విద్య వ్యవస్థను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ పాఠశాలల ఏర్పాటు, జగిత్యాలను జిల్లాగా చేసి మెడికల్ కళాశాల కేటాయించిన కేసీఆర్‌కు ప్రజల పక్షాన ధన్య వాదాలు చేస్తున్నామన్నారు. జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో వందకు పైగా వైద్యులు ఉన్నారని వారి సేవలు ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారెడ్డి, ఎంపీటీసీ మోర విజయలక్ష్మీవెంకటేష్, ఫాక్స్ చైర్మెన్ రాజలింగం, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ సాగర్‌రావు, మండల కోఆప్షన్ సభ్యులు ముకీద్, గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్‌రావు, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు మహేష్, ఎంపీడీఓ సంతోష్, ప్రిన్సిపాల్ వెంకట రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేష, హంస వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త

దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రీవారు శేష వాహనంపై, స్థానిక శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో హంస వాహనంపై ఊరేగారు. ఈ సందర్భంగా శ్రీవేంకటేశ్వరాలయంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేపట్టారు. శ్రీఅష్టలక్ష్మీ ఆలయ అర్చకులు సముద్రాల శ్రీరామాచార్యులు ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు స్వామివారికి మంగళహారతులతో ఘన స్వాగతం పలుకగా, స్వామివారిని పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ అర్చకులు మధుసూదనాచారి, ఇందుర్తి లక్ష్మినర్సింహాచారి, నిర్వాహకులు బూర్గు రామస్వామిగౌడ్, భూంరెడ్డి, మోహన్, గంగాధర్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు అన్ని తానై, ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు

**-చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

గంగాధర,ప్రభాతవార్త





తల్లీతండ్రులు కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు తానున్నాంటూ ఆపద్బాంధువుడై ఆదుకుంటున్న చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ పండగ జరుపుకున్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన నివాసంలో శుక్రవారం 20 మంది అనాథపిల్లలకు దసరా పండుగకు నూతన బట్టలు ఆయన సతీమణి దీవెనతో కలిసి అందరికి పంపిణి చేశారు.ఆడ పిల్లల పెళ్ళిలకు అన్నలా తోడుంటానని మాటా ఇచ్చారు.వారిలో ఇద్దరు పిల్లలు ఎంబిబిఎస్ చదివిస్తున్నట్లు,ఒక్కరికి పైలెట్ కోచింగ్ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు బోజనం చేశారు.వారితో ముచ్చటించారు. వారి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. పిల్లలు బాగా చదువుకొవాలని, మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రోత్స హించడానికి తనవంతు కర్తవ్యంగా పిల్లలకు బాసటగా ఉంటానని హామి ఇచ్చారు. తల్లితండ్రులు కోల్పోయిన పిల్లలకు అండగా ఉంటూ పండుగ పూట నూతన వస్త్రాలను అందించినందుకు అన్ని వర్గాల ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎంపిపి

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఏర్పాట్లలో ఎంపిపి వుట్కూరి వెంకటరమణా రెడ్డి పాల్గోన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం మన బతుకమ్మ పండగని కోనియాడారు ప్రపంచంలో నే ఎక్కడా లేని విధంగా ప్రకృతితో మమేకమై జరుపుకునే గోప్ప పండుగ బతుకమ్మ అని పేర్కోన్నారు ప్రకృతి ఒడిలో విరబుసే తీరోక్క పూలను తెచ్చి ఎంతో భక్తి శ్రద్దలతో బతుకమ్మ ను పేర్చి అందరితో కలసి ఆడుతూ పాడుతు సంతోషంగా జరుపుకునె మన పండుగ అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ ఎపిఎం వాణీశ్రీ సూర్య చంద్రారెడ్డి కుమార్ మహిళలు పాల్గోన్నారు

## పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదు

**సర్పంచ్ ఇనుగండ్ల లక్ష్మీ మోహన్‌రెడ్డి**

పెగడపల్లి- ప్రభాతవార్త :



పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదని మ్యాకవెంకయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఇనుగండ్ల లక్ష్మీ మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మ్యాకవెంకయ్యపల్లి గ్రామంలో అధికారులు శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుల మత బేధాలు, అంటరానితనం ఉండరాదని అందరు సమానులే అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ ప్రజలు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ

పెగడపల్లి- ప్రభాతవార్త :

మండలంలోని ఐత్‌పల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల శ్రేయాస్సుకు కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిట్టబోయిన కొండయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, కోఅప్షన్ సభ్యులు రహీం, ఉప సర్పంచ్ పలుమారు లచ్చయ్య, నాయకులు సంజీవ రెడ్డి, వెంకట్‌రెడ్డి, జేరిపోతుల శ్రీనివాస్, తడగొండ సాగర్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు



పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు దుర్గామాత మండపాల వద్ద దేవీ శరన్నరాత్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీశివమార్కండేయ కోటి నవదుర్గాలయం, త్రిశక్తి ఆలయం, కల్లూర్‌రోడ్ దుర్గాలయ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. రాంనగర్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆయలంలో ఏర్పాటు చేసిన దుర్గా భవాని వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక చండీహోమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ నరేష్ దంపతుల ఆధ్వర్యంలో సామూహికంగా హోమంలో పాల్గొని పంచామృతంతో అర్చనలు, అభిషేకాలు చేశారు. యువ నాయకులు సురభి నవీన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ జెఎన్.సునీత,, పట్టణ అధ్యక్షుడు చిరుమల్ల ధనుంజయ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామ్ యువసేన సభ్యులు, మహిళ మోరచ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి

రాయికల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకొని, కళాకారులకు కళాకారు బందు ఇవ్వాలని, సారధి ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని సామాజిక తెలంగాణ ఉద్యమ కళాకారులు బుక్య గంగాధర్‌నాయక్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జగిత్యాల జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వరకు సుమారు 27కిలోమీటర్ల సుధీర్ఘంగా సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గోసి గొంగకేసి కాలు గజ్జె కట్టి ధూంధాంలు చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైళ్ల పాలైయినామని, తెలంగాణ వస్తే నిధులు, నియామాకాలతో పాటూ బతుకులు బాగుపడతాయిన తెగించి కొట్లాడామని తీరా స్వరా ష్ట్రం వచ్చా క కొందరు కళాకారులనే గుర్తించిన ప్రభుత్వం సామాజిక తెలంగాణ ఉద్యమ కళాకారులను మరిచిపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం స్పందించి కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు జంగిలి స్వామి, ప్రసన్నకుమార్, సుమన్, రాము, జల, లతిక, సాయిరాజు, శ్రీకాంత్, ధర్మపురి, సతీష్, భూమేష్, రమేష్, దివాకర్, మహిపాల్, నర్సయ్య, జీవన్‌లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్స్ వాడితే చర్యలు తప్పవు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



నిషేదిత ప్లాస్టిక్ కవర్స్ వాడితే చర్యలు తప్పవని శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ అన్నారు. పట్టణంలోని పలు కిరాణా దుకాణాలు, ఇతర షాపుల్లో మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, మెప్మా సిబ్బంది, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## పంచముఖాలతో గాయత్రీదేవిగా దర్శనం

### ఘనంగా బోనాల పండుగ

### జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు పూజలు

*జగిత్యాల కల్చరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కాండేయ దేవాలయ ఆవరణలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి 5వ రోజు దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.శుక్రవారం మహా పూజ,మంత్ర పుష్పం,లలితా పంచమి సందర్భంగా దీపోత్సవం బోనాల పండుగ,చండీ హోవనం నిర్వహించారు.జగిత్యాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ అమ్మవారిని దర్శించి ఒడి బియ్యం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా జెడ్పిచైర్‌పర్సన్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆనంతరం సేవా సమితి సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సన్మానించారు.సాయంత్రం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి చుట్టూ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించి అమ్మవారిని దర్శించుకున్నారు.వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,మహిళలు,భక్తులు,కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో జయదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతను జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ దర్శించుకున్నారు.విద్యానగర్‌లోని శ్రీరామ చౌరస్తా సమీపంలో ప్రతిష్ఠించిన దుర్గమాతకు జెడ్పి చైర్‌పర్సన్ వసంతసురేష్ గోత్రనామాదులతో అర్చన చేసి ఆశీర్వదించారు.జగిత్యాల పురాణిపేట భవాని భక్త బృందం ఆధ్వర్యంలో టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన దుర్గభవాని మాతను జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ కౌన్సిలర్‌లతో కలిసి దుర్గామాతను దర్శించుకొని పూజలు చేశారు.అలాగే సువర్ణ దుర్గ విద్యానగర్ గాయత్రి మందిరం,గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గమాతను,ఎల్లమ్మ తల్లిని జగిత్యాల నియోజకవర్గం బిజెపి నాయకులు,ప్రముఖ దంత వైద్యులు డా.శైలేంధర్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు కోరే గంగమల్లు,క్యాదస్ నవీన్,జయ దుర్గ సేవా సమితి సభ్యులు ముసిపట్ల లక్ష్మినారాయణ,సింగారావు,భవాని భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను అడ్లూరి పరామర్శ

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామ సమీపంలో ఇటీవల ఆటో,డీజిల్ ట్యాంకర్ ఢీకొన్న ప్రమాద ఘటనలో వెల్గటూర్ మండలంలోని ఒకే కుటుంబానికి చెందిన బాధిత కుటుంబాన్ని శుక్రవారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ఓదార్చారు.వెంట స్థానిక సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,ఉపసర్పంచ్ సందీప్‌రెడ్డి,గండ్ర శ్రీకాంత్ రావు,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## దుర్గభవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ భవానినగర్లో భవాని నగర్ రెసిడెన్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గభవాని మాతని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.వెంట భవానినగర్ టిఆర్ఎస్ నాయకులు,కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లపై అసత్య ఆరోపణలు మానుకోవాలి ఎంపీపీ తానుపత్తి స్రవంతి మోహన్‌రావు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



పెన్షన్లపై పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు చేస్తున్న ఆసత్య ఆరోపణలు మానుకోవాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఎలిగేడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల వల్ల కాంగ్రెస్ బిజెపి పార్టీలు అడ్రస్ లేకుండా పోతాయని భయంతో ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఒక్కొక్కరికి 200 పెన్షన్ ఇస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఒక్కొక్కరికి 2016 రూపాయలను అందిస్తూ వృద్ధులకు,వికలాంగులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు,వితంతువులకు ఆసరాగా నిలుస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనన్నారు. బురదజల్లే రాజకీయాలు మానుకోవాలని హితోపలికారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం లక్షలాది నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తుంటే పెన్షన్ల కోసం వినతి పత్రాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. దిగజారుడు రాజకీయాలు మానుకోని నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూడాలని సూచించారు. గ్రామాల్లో పెన్షన్లు రానివారు ఎవరైనా ఉంటే అధికారులు కలవాలని సూచించారు.

## పెద్దపల్లి నూతన మున్సిపల్ కమిషనర్‌గా మట్ట శ్రీనివాస్‌రెడ్డి

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*



పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌గా మట్ట శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన ఆయనను పెద్దపల్లికి బదిలీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారి వెంట మేనేజర్ శివప్రసాద్, ఎంఎఇ సతీష్, టౌన్‌ప్లానింగ్ అధికారి అభినవ్ పాల్గొన్నారు.

## వైభవంగా కుంకుమ పూజ

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో దేవి శరన్నవరోత్రత్సవాలలో భాగంగా శుక్రవారం పూజారి మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా కుంకుమ పూజ జరిగింది. ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డితో పాటు సర్పంచ్ గాలెటి జ్యోతి సురేందర్ రెడ్డిలతో గ్రామ మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



తెలంగాణ మహిళలు ఆత్మగౌరవంతో సద్దుల బతుకమ్మ ఆట ఆడేందుకు ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు ఆడపడుచులకు అన్న బతుకమ్మ చీరలను అందిస్తున్నాడని జూలపల్లి జెడ్పిటిసి జెడ్పిటిసి లక్ష్మణ్,ఎంపీపీ రమాదేవిలు అన్నారు. శుక్రవారం తెలుకుంట నాగులపల్లి గ్రామాల్లో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,ఎంపీపీ రమాదేవిలు మాట్లాడుతూ తెలంగాణ మహిళలకు ప్రతి సంవత్సరం రంగురంగుల డిజైన్లతో చీరలను అందిస్తున్న రాష్ట్రం ఒక తెలంగాణ రాష్ట్రమే అన్నారు. చీరల తయారీలో నేత కార్మికులకు ఉపాధితో పాటు వారిలో ఉన్న నైపుణ్యాన్నిగుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం నేత కార్మికులతో నేసిన చీరలను అందిస్తున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సొల్లు పద్మ శ్యామ్,పొలవేని వీరన్న,ఎంపీటీసీ కత్తెర శ్రీనివాస్, ఏపీఓ కిరణ్,పంచాయతీ కార్యదర్శులు సంపత్, కిరణ్, ఉపసర్పంచ్లు చొప్పరి నర్సింగం అంజన్న, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చొప్పరి శేఖర్, రైతుబంధు సమితి అధ్యక్షుడు రవీందర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలుకుంటలో పోషణ మాసం కార్యక్రమం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రామ్గోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణులు మాట్లాడుఈతూ గర్భిణీలు బాలింతలకు పోషకాహారం అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలు నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు బాలింతలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గర్భిణీలకు శ్రీమంతం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సొల్లు పద్మశామ్,ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు,గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## ఏకచక్ర యూత్ సభ్యులను అభినందిస్తున్న గ్రామస్థులు

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కొత్త తిరుపతి అను యువకుడు గత వారం రోజుల కిందట క్యాన్సర్‌తో బాధ పడుతూ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఏకచక్ర యూత్ సభ్యులు చనిపోయిన కొత్త తిరుపతి జ్ఞాపకార్థం గ్రామంలో కూర్చుండే సిమెంట్ బేంచ్‌ను శుక్రవారం రోజున కూడలిలో ఏర్పాటు చేయించారు. తాము యూత్ ద్వారా ఈ విధమైన సేవ చేయడం ఆనందంగా ఉన్నదని, మా తల్లిదండ్రులు మాకు ఇచ్చే ప్యాకెట్ మనిలో కొంత పొదుపు చేసి ఇలాంటి సేవా పనులు చేస్తున్నామని ప్రభాతవార్తతో యూత్ సభ్యులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏకచక్ర యూత్ అధ్యక్షులు బొడ్డు సూర్యం, సభ్యులు పత్తెం చందు, కొత్త శ్రీనివాస్, సుదగోని అమృతసాయి, కొత్త సాయికృష్ణ, శ్యామకూరి విక్రమ్, కానవేని రజనీకాంత్, పత్తెం వంశీ, గడ్డం ప్రకాష్, వికాస్, మధు, శ్రీనివాస్, వర్ధన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు. యూత్ పేరుతో అత్యంత చిన్న వయస్సు కలిగిన ఈ చిన్నారులు అందిస్తున్న సేవల్ని గ్రామస్థులు అభినందిస్తున్నారు.



మెటుపల్లి వార్త

# ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>

పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు జరుగుతూన్నాయి. కాగా శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలో భాగంగా పురోహితులు భాస్కరశర్మ, మనోహర శర్మ, రాజేంద్ర శర్మ, ఉపేంద్ర శర్మ, ఆదిత్య శర్మలు వేద మంత్రోచ్ఛరణాల మధ్య పుణ్య హవచనం, పుష్పార్చన, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరన, సాయంత్రం సప్తశతీ పారాయణం, వేద పారాయణం, శ్రీచక్రార్చన మంగళ హరాతి, శర్కరాభిషేకం, సాముహిక కుంకు మార్చనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, సభ్యులు ముక్క పవన్, ర్యాగల శ్రీను, వాసవి దేవాలయ అధ్యక్షుడు ఎలగందుల తిరుపతి, శ్రీమాన్, పిప్పరి నవీన్, బాశెట్టి హరీష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో....**

పట్టణంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో, యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో దుర్గా దేవికి భాస్కర్ పంతులు ఆధ్వ ర్యంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన పూజలు చేసి అమ్మవారికి శుక్రవారం అభిషేకాలు నిర్వ హించారు. ఈకార్యాక్రమంలో పుప్పాల లింబాద్రి, బొడ్ల రమేష్, ఆనంద్, జెట్టి మహేష్, సిగ్మా రాజు, జలందర్, సతీష్, గౌతమ్, కిరణ్, దుర్గాదేవి దీక్షా పరులు పాల్గొన్నారు.

## పంచశీల జెండా ఆవిష్కరణ, హాలై భలై కార్యక్రమంను విజయవంతం చేయాలి

### -మెట్‌పల్లి నవయాన్ బుద్దిస్ట్ సోసైటీ

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>

దసరా పండుగ రోజు జరగనున్న పంచశీల జెండా ఆవిష్కరణ, ర్యాలీ, హలై భలై కార్యక్రమంకు ప్రజలు అధిక సంఖ్యాలో తరలివచ్చి విజయవంతం చేయాలని మెట్‌పల్లి నవయాన్ బుద్ధిస్ట్ సోసైటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దసరా పండుగ రోజున పంచశీల జెండా ఆవిష్కరణ , ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహణ సాయంత్రం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర హలైభలై కార్యక్రమం ఉంటుందని నియోజకవర్గ ప్రజలు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో దయ్య రాజరాం, బాలకిషన్, నరేంధర్, సురేంధర్, లక్పతి, పురుషోత్తం, నీరటి రాజేంధర్, శేఖర్, లింగం, తదితరులు పాల్గొన్నారు

## 14వ, 18వ వార్డులలో బతుకమ్మ చీరల పంపిణీ

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



పట్టణంలోని 14వ వార్డులో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ మర్రిపోచయ్యలు వార్డు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే 18వ వార్డులో వార్డు కౌన్సిలర్ మీనా సుఖేందర్‌గౌడ్ వార్డు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రసాద్, ముజిబ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



మెట్‌పలి ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పండుగ వాతావరణాన్ని తలపించేలా విద్యార్థినిలు అచ్చమైన తెలంగాణ వస్త్రధారాణాలతో కళాశాలకు హాజరై రంగురంగుల తీరొక్క పూలతో ఎత్తయిన బతుకమ్మలను పేర్చి, మొదట గౌరి పూజలు చేసి అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మల చుట్టూ లయబద్దంగా పాటలు పాడుతూ నృత్యం చేస్తూ ఆనంద పరవశులయ్యారు. కళాశాలలోని మహిళా ఉపన్యాసకులు మహేశ్వరి, విజయలక్ష్మి, ప్రతిభ, జ్యోత్స్న, ఝాన్సీ, మంజులలు విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ పాటలు పాడి, బతుకమ్మ ఆడారు. కార్యక్రమం చివరలో అందంగా పేర్చిన బతుకమ్మలకు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్‌రావు బహుమతులు అందజేశారు.

## కుంటల్లో చేప పిల్లల పంపిణీ

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>

పట్టణంలోని గంగాపుత్ర మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణ పరిసర బతుకమ్మ కుంట, ఎర్రకుంట, జమిందార్ కుంటలలో ప్రభుత్వం సరఫరా చేసిన 19వేల చేప పిల్లలను శుక్రవారం కుంటల్లో పోశారు. ఈ కార్యక్రమంలో మత్స్యసహకార సంఘ అధ్యక్షుడు పర్రె శంకర్, కమ్మరిపల్లి గంగారాం, పారిపెల్లి రమేష్, రాజేంధర్, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన ప్రమాదకరంగా వాటర్ గేట్‌వాల్

<u>చిగురుమామిడి, ప్రభాతవార్త</u>



సుందరగిరి గ్రామంలో రోడ్డుకు అతి సమీపంలో ఉన్న రక్షిత మంచి నీటి సరఫరా గేట్‌వాల్ నోరుతెరుచుకొని, పైకప్పు లేకుండా ప్రమాదకరంగా ఉన్నదని గ్రామస్థులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. నిత్యం వందలాది వాహనదారులు వెళ్ళే ప్రధాన రోడ్డు మార్గం ఇది కావడం, పక్కనే ఇలా నోరు తెరుచుకున్న ఈ గేట్‌వాల్‌ను గత కొన్ని నెలల నుండి పట్టించుకోవడం లేదని, ఏదో బోర్డు లాంటి ఇనుప వస్తువును గేట్‌వాల్ పక్కన వదిలేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్థులు అంటున్నారు. రోడ్డుకు అతి సమీపంలో ఉన్న ఈదృశ్యాన్ని చూసి పలువురు జంకుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా ఇలాంటి ప్రమాదకర ఇబ్బందులను సృష్టించే వాటిని చూసి చూడనట్టు వదిలేస్తున్నారని, ప్రమాదం జరిగితే గానీ పట్టించుకోలేరా ? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

భవానినగర్ టిఆర్‌ఎస్ నాయకులు,కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బతుకమ్మ చీరెల పంపిణీ

<u>వీణవంక, ప్రభాత వార్త: .</u>



రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ కానుకగా ఆడబిడ్డల కోసం బతుకమ్మ చీరెలను మండల పరిషత్ కార్యాలయాల నుండి గ్రామ పంచాయితీలకు పంపించగా శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని దేశాయిపల్లిలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వల్భాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మండలంలోని 24 గ్రామాల పంచాయితీల్లో సర్పంచులు, ఎంపిటిసిలు చీరెలను పంపిణీని ప్రారంభించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులు పంపిణీ చేశారు.

## శరన్నవరాత్రుల సందర్భంగా ఎంపీపీ శరత్‌రావు పర్యటన

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త :</u>

శరన్నవరాత్రుల సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మండలంలో పర్యటించి యువకులు భక్తిశ్రద్దలతో మండపాలలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో పాల్గొని మండల ప్రజలంతా సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ప్రతీ మండపం వద్ద నిర్వాహకులు నాయకులకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎంపీపీతో పాటు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, ఏఎంసి చైర్మన్ శీలం జనాబాయి, వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు, డైరెక్టర్లు ముత్యాల దేవేందర్, కోల పర్శరాములు, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావు, ఏఎంసి మాజీ చైర్మన్ చిట్నేని అంజన్‌రావు, టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

## అనర్హులకు పింఛన్లు, అర్హులకు మొండి చెయ్యి..... !

### - వెల్లువెత్తుతున్న నిరసనలు

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణవంక మండలంలోని పంచాయితీ కార్యదర్శుల చేతివాటముతోనే అనర్హులకు ఆసరా పింఛన్లు మంజూరు కాగా అర్హులకు మొండి చెయ్యి చూపించారని దరఖాస్తుదారుల నిరసనలు వెల్లువెత్తున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల నుండి వితంతు, వృద్ధాప్య, చేనేత, గీత కార్మికులతో పాటు వికలాంగుల పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా దారిద్ర్య రేఖ దిగువనున్న వారికి అందించాల్సిన పింఛన్లు అనర్హులైనటువంటి సింగరేణి, ఆర్టీసీ పదవి విరమణ చేసిన వారికి, ధనవంతులకు, వ్యాపార్థలకు, ఒక్కొక్క ఇంటిలో ఇద్దరికి మంజూరయ్యాయి. మండలంలోని ఘన్ముకుల గ్రామ పంచాయితీ వద్ద పంచాయితీ కార్యదర్శి శ్రీధర్‌తో అర్హులైన వారికి ఎందుకు రాలేదని వితంతు కాయిత మల్లమ్మ, జునుతుల రవీందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, రాజారెడ్డి, మల్లారెడ్డిలు నిలదీశారు. ఇదే తంతు పంచాయితీ కార్యదర్శుల చేతివాటంతోనే అనర్హులకు అన్నిగ్రామాల్లో పింఛన్లు మంజూరు అయ్యాయని, వీటిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు.

## దుర్గాదేవి మండపం వద్ద సామూహిక కుంకుమార్చన బోనాలతో గ్రామస్థులు

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>



ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటి సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా 5వ రోజున శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు, మహిళలచే సామూహిక కుంకుమార్చన, యజ్ఞ హోమాలు నిర్వహించిన్నారు. దుర్గామాత మండపం వద్దకు గ్రామస్థులు బోనాలతో ఊరేగింపుగా డప్పు చప్పుళ్ళ మధ్య బయలుదేరారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాపర్తి శాంతా మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ కొత్తిరెడ్డి వెంకట రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగపురి సదానందం గౌడ్, రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, బ్రహ్మం, రాజు, అరుణ్, సతీష్, సిద్ధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం అండగా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:




చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చేనేత శాఖ ఏడిఈ సంపత్ అన్నారు. 49వ చేనేత సహకార మహాసభ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కనుకుల శ్రీవెంకటేశ్వర చేనేత సహకార పారిశ్రామిక సంఘం నందు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇటీవల చేనేత భీమాను ప్రవేశపెట్టిందని, కార్మికులకు ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. 50సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులు పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్మికులు టెక్నాలజీకి అనుగుణంగా చీరలే, దోతులు నేయడంతో కూలి అధికంగా వస్తుందని, ప్రతిఒక్కరు ఆదిశగా పనులు చేసుకోవాలన్నారు. కార్మికులకు ఆరోగ్యభీమా కార్డుల గురించిపై అధికారుల దృష్టికి తీసుకెల్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ జనార్ధన్, అధ్యక్షుడు భోగ రమేష్, డిఓలు శ్రీకాంత్, అనిత, మేనేజర్ రాములు, సర్పంచ్ పోలు అంజయ్య, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌కు పుష్కగుచ్చం అందించి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రసమయి, టీఆర్ఎస్ నాయకులు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ తో కలిసి శుక్రవారం కరీంనగర్‌లో పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకలు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జి నాయిని వెంకట్‌రెడ్డి.

## సమ్మెతో జీతాలు లేక విలవిల లాడుతున్న వీఆర్ఏలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న వీఆర్ఏలు గత 68 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని దీనితో జీతాలు లేక విలవిల లాడుతున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సద్దుల బతుకమ్మ, దసర రెండు పెద్ద పండుగలని, అందరూ కుటుంబ సభ్యులతో కలసి కొత్త బట్టలు తీసుకొని దసరా పండుగ సంబరాలు చేసుకుంటుంటే, మాన్యాయమైన డిమాండ్ల సాధనకై గత 68 రోజులుగా సమ్మె చేస్తున్న కారణంగా ప్రభుత్వం వీఆర్ఏలకు జీతాలు చెల్లించడం లేదని, దీనితో ఇల్లు గడవడమే కష్టంగా ఉందని ఇక పండుగను ఎలా జరుపుకోవాలని తమ బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైన తమ సమస్యలను పరిష్కరించి కుటుంబ సభ్యులతో పండుగను సంతోషంగా జరుపుకునేలా చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్‌ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి, కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారి దర్గుల మధుకర్, సమన్వయ కర్తలు ఆడిచర్ల తిరుపతి, భోగం విష్ణువర్ధన్, మీనుగు సదానందం, భాషబోయిన రాజకొమురయ్య, పెనుకుల రాజమల్లు, కర్నె రమేష్, చింత కొమురయ్య, మాదాసు రమ, ధార కౌసల్య, చర్లపల్లి కవిత, గూడెపు కవిత, గుత్తికొండ లింగయ్య, గుత్తికొండ సంపత్, పర్లపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని:ఐఎన్‌టీయూసీ

రామగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపీ2లో నూతనంగా పోస్టింగ్‌పై వచ్చిన కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించాలని ఆర్జీ3 ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు గని మేనేజర్‌కు లిఖిత పూర్వకంగా విన్నవించారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపీ2కు ఇటీవలే నూతనంగా మైన్‌పోస్టింగ్‌కు వచ్చిన కార్మికులు 26 రోజులు పూర్తి చేసుకున్నారని. వారికి ప్లే డేలతో పాటు బూట్లు, హెల్మెట్, యూనిఫాంలను అందించాలని ఓసిపీ2 గని మేనేజర్‌కు ఆర్జీ3 ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో లిఖిత పూర్వకంగా విన్నవించారని సమాచారం. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులున్నారు.

## రాంలీల దసరా ధూంధాం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో దసరా పండుగ రోజున అత్యంత వైభవంగా నిర్వహించే రాంలీల దసరా ధూంధాం పోస్టర్‌ను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకోండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 5న దసరా పండుగ రోజు సాయంత్రం 5గంటల నుండి తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలోని రాంలీల మైదానంలో ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈటీవి జబ్బరదస్త్ ఫేం హైపర్ ఆది, దొరబాబు, శాంతిస్వరూప్, రాజుతో యూట్యూబ్ ఫోక్ స్టార్స్ కళాకారులచే ముచ్చటగా 3గంటల పాటు ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు మానకొండూర్, కరీంనగర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు నాయకులు, కార్యకర్తలు, కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రసమయి కోరారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**- ఆకట్టుకున్న గాజుల బతుకమ్మ**

చొప్పదండి ప్రబాతవార్త:





పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో ఘనంగా కుంకుమ పూజలను నిర్వహించారు. ఈ మేరకు మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆద్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, 11వ వార్షికోత్సవం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దుర్గా మండపంలో మహిళలు పాల్గోని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణ మద్య మహిళలు పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పించుకుంటూ పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గాజులతో తయారు చేసిన బతుకమ్మ పలువురిని ఆకర్షించింది. అనంతరం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కటుకం భూమయ్య, కటుకం రమాదేవి మల్లికార్జున్ (మహేష్) దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అద్యక్ష, కార్యదర్శులు కోశాదికారులు, సంఘ సభ్యులు, మహిళలు పాల్గోన్నారు.

## సిరిసిల్ల ఇప్పుడు సిరులున్న జిల్లా బతుకమ్మ చీరెలతో చేనేతలకు ఉపాధి

కొడిమ్యాల ప్రభాతవార్త:



సిరిసిల్ల ఇప్పుడు సిరిసిల్ల కాదని సిరులు పొంగుతున్న జిల్లా అని చొప్పదండి ఎమ్మెల్యె సుంకె రవిశంకర్‌అన్నారు, ఎంపిపి స్వర్ణలత అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యె మాట్లాడుతూ కెసిఆర్‌వచ్చిన తర్వాత బతుకమ్మ చీరెల పంపిణీ ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ ప్రభుత్వ పథకాలు ఎన్నింటినో తీసుకొచ్చిందన్నారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ నాయకులు అవాకులు చవాకులు అంటున్నారని అన్నారు. అజ్ఞానంతో మాట్లాడుతున్న మాటలని అన్నారు. మండలానికి 72 కోట్లతో భగీరథ పనులను మంజూరి చేయించానని అన్నారు. కొడిమ్యాల, మల్యాల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రికి మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ప్రశాంతి, తహశీల్దార్‌స్వర్ణ, ఎంపిడిఓ పద్మారాణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో బతుకమ్మ పండుగ గుర్తింపు ఎమ్మెల్సి కవితతో వచ్చింది

**జగిత్యాల జిల్లా జడ్‌పిటిసి ద్యావ వసంత**

కొడిమ్యాల ప్రభాతవార్త:



స్వరాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఎమ్మెల్సీ కవితతోనే వచ్చిందని జడ్‌పి చైర్మన్ ద్యావ వసంత అన్నారు.నాచుపల్లి గ్రామంలో జరిగిన బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఆమె మాట్లాడుతూ తెలంగాణ బతుకమ్మ పండుగకు ప్రపంచస్థాయి గుర్తింపు ఎమ్మెల్సి కవిత తీసుకొచ్చిందని రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే రవి శంకర్, జడ్‌పిచైర్మన్ నాచుపల్లి గ్రామంలో హైమాస్ లైట్లను, మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ కెసిఆర్ పెట్టిన పథకాలు ఎక్కడా లేవని అన్నారు. గ్రామ పంచాయతి ఆవరణలో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత, జడ్‌పిటిసి కృష్ణారావు, సర్పంచ్ లత తిరుమలేష్, సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగరావు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పర్యవేక్షించిన చైర్‌పర్సన్

చొప్పదండి ప్రబాతవార్త:



బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి పరిశీలించారు. ఈ మేరకు సోమవారం నిర్వహించే సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేసే కుడిచెరువు స్థలాన్ని మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే దారిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సిబ్బందిని అదేశించారు. బతుకమ్మలను తీసుకుని వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలనిఅన్నారు. పిల్లలను చెరువుల వద్దకు అనుమతించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, నాయకులు నలుమాచు రామకృష్ణ, పెరుమండ్ల గంగయ్య, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివాణి, హెల్త్ అసిస్టెంట్ అంజయ్య తదితరులు పాల్గోన్నారు.

# ఉప సర్పంచ్ అర్కుటి సంతోష్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

**- అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల గ్రామ ఉప సర్పంచ్ అర్కుటి సంతోష్‌పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయిందని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ తెలిపారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి అదనపు బాధ్యతలు ఉన్న నేపథ్యంలో శుక్రవారం పెద్ద కల్వల గ్రామ పంచాయతీలో నిర్వహించిన అవిశ్వాస తీర్మాణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. సెప్టెంబర్ 7న గ్రామ ఉప సర్పంచ్ అర్కుటి సంతోష్‌పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టారని, దీనికి సంబంధించి వార్డు సభ్యులకు సెప్టెంబర్ 15న నోటీసులు అందించామని, ఈ రోజు నిర్వహించి అవిశ్వాస తీర్మాణ సమావేశంలో 9 మంది వార్డు సభ్యులు హాజరయ్యారని, ఒక వార్డు సభ్యులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. అవిశ్వాస తీర్మాణానికి అనుకూలంగా 3, వ్యతిరేకంగా 6 మంది వార్డు సభ ఉ్యలు తమ ఓటు నమోదు చేశారని, అవిశ్వాస తీర్మాణానికి వ్యతిరేకంగా ఆరుగురు ఓటు వేసినందుకు గాను వీగిపోయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

# కేసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలి

**- జమ్మూలోని వైష్ణోదేవి ఆలయాన్ని దర్శించిన పెద్దపల్లి ఎంపి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పాలన దక్షతతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా మలిచిన సీఎం కేసిఆర్ దేశ రాజకీయాల్లోనూ రాణించాలని వైష్ణో దేవిని పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావులు ప్రార్థించారు. జమ్మూలోని హిమాలయాల్లో ఉన్న వైష్ణోదేవి ఆలయాన్ని వారు దర్శించుకుని ఈ మేరకు ప్రత్యేక పూజలు చేశారు. దేశ రాజకీయాల్లో రాణించడమే కాకుండా భారతదేశాన్ని ప్రపంచానికి దిక్సూచిగా నిలవాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నట్లు పేర్కొన్నారు.

# వయోవృద్ధులకు నడకతో ఆరోగ్యం



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** వయోవృద్ధులకు నడక ఎంతో ఆరోగ్యకరమని, నిత్యం తప్పనిసరిగా వృద్ధులు వ్యాయామం చేయాలని కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆనంద్, జిల్లా సంక్షేమ అధికారి కె.సబితలు అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం 'అవగాహన నడక' కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతిరావు పూలే మైదానంలో ఆర్డీవో ఆనంద్, జిల్లా సంక్షేమ అధికారి సబిత జెండా ఊపి నడకను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తున్నదని అన్నారు. వారి సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించడానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. వృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రపంచం వయోవృద్ధుల దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి వృద్ధులంతా హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సిడిపివోలు కస్తూరి, ఉమారాణి, జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు సముద్రాల జనార్ధన్‌రావు, సెంట్రల్ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి, జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం బాద్యులు టి.అంజయ్య, గాయిత్రి సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షుడు బండ సత్తయ్య, ఉప్పల రామేశం, చేర్యాల మల్లిఖార్జున్, కృషిభవన్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, కర్ర పురుషోత్తం రెడ్డి, యోగా మాస్టర్ మర్రి రాజేందర్, మాదాడి దేవేందర్‌రెడ్డి, మర్రిపెల్లి మహేందర్, నారాయణ, గొట్టిముక్కుల రవీందర్, శ్రీనివాస్, క్రిస్టఫర్, స్వర్ణలత తదితరులున్నారు.

# పదవీ విరమణ ప్రతీ ఒక ఉద్యోగికి తప్పదు

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పదవీ విరమణ ప్రతీ ఒక్క ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తికి గుర్తిండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పదవీ విరమణ పొందిన ఆర్‌ఎస్‌ఐ వన్నెల కిష్టన్నకు రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి ఎస్.చంద్రశేకర్ రెడ్డి హాజరై కిష్టన్నకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ రిటైర్మెంట్ కేవలం తన వృత్తికే కానీ తన వ్యక్తిత్వానికి కాదని అన్నారు. కిష్టన్న చేసిన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఆర్‌ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసు సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం తదితరులున్నారు.

# బీసీ బంధు పథకం ప్రవేశపెట్టకపోతే ఉద్యమం



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కొక్క బీసీ కుటుంబానికి 10 లక్షల రూపాయల మంజూరు చేయాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టనున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గతేడాది ఇచ్చిన వాగ్దానం మేరకు బీసీ బంధు పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బిసి కార్పోరేషన్, ఎంబిసి, 12 బిసి కుల ఫెడరేషన్లను ఉత్సవ విగ్రహాల వలె తయారు చేశారన్నారు. సంస్థలను నిర్వీర్యం చేశారని, వీటికి బడ్జెట్ విడుదల చేసి సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 8 ఏళ్ల గడిచిపోయినా ఒక్క బిసికి సబ్సిడీ రుణాలు ఇవ్వలేదని, ధరఖాస్తులు చెత్తబుట్టల పాలు చేశారని విమర్శించారు. కేంద్రం జాతీయ బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలివ్వడానికి సిద్దంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ష్యూరిటీ ఇవ్వకుండా అన్యాయం చేస్తుందన్నారు. ప్రేవేట్ యూనివర్సిటీలలో బిసి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను పునరుద్దరించాలన్నారు. బిసి కాలేజీ హాస్టళ్లకు, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు విడుదల చేయకుండా బిసిలను చదువుకు దూరం చేయడం సబబు కాదన్నారు. బీసీ వ్యతిరేక చర్యలు మానుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేశ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆదిమల్లేషం పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల రమేష్, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్, జిల్లా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లెక్కలపల్లి అనిల్ యాదవ్, నితిన్, శివ భార్గవ్ తదితరులున్నారు.

# మహిళలకు సంబంధించిన కేసుల్లో శిక్షల శాతం పెంచాలి

**రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి**

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త: కేసులలో శిక్షల శాతం పెంచడానికి సంబంధిత కోర్టు కానిస్టేబుల్, ఎస్సై, సిఐ, ఏసిపి ట్రయల్ సమయంలో సాక్షులను మోటివేట్ చేసి ప్రతి రోజు మానిటర్ చేయాలని డిజిపి మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లాల ఎస్పీలు పోలీస్ కమిషనర్లతో హెచ్‌ఆర్‌ఎంఎస్, పెండింగ్‌లో ఉన్న కేసులు, ఫంక్షనల్ వర్టికల్ గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఆర్‌ఎంఎస్ ప్రతి రోజు సంబంధిత అధికారులతో మానిటర్ చేయడం ద్వారా 99 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఉద్యోగి తన సర్వీస్ బుక్కును ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఫోక్సో, మహిళలకు సంబంధించిన కేసులలో శిక్షల శాతం మరింత పెంచాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. సిపి సత్యనారాయణ, అడిషనల్ డిసిపి చంద్రమోహన్, ఏసిపిలు మదన్‌లాల్, కాశయ్య, ఎస్‌బిఐ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.






## 77 ఆసుపత్రులకు
# నోటీసులు జారీ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు పొందకుండా అర్హతలు లేని వారు ప్రాక్టీసు చేస్తున్న వారిని గుర్తించి దాడులు నిర్వహించడంతో పాటు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ పరిధిలో ఇప్పటి వరకు తనిఖీలు చేసి అనుమతులు లేని 77 ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వీరు తగిన సమయంలో స్పందించనియెడల వారిపై అల్లోపతి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. డెంగ్యూ వ్యాధి విజృంభించకుండా ప్రతి మంగళ శుక్రవారాలలో స్థానిక సంస్థల సహకారంతో డ్రైడేను పాటించాలని తెలిపారు. ప్రత్యేకించి డెంగ్యూ కేసులు నమోదవుతున్న గ్రామాలతో స్ప్రే చేయించాలని, నీటి నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయించి దోమల లార్వ అబివృద్ధి చెందకుండా చూడాలన్నారు. రక్తహీనత పరీక్షలు చేసి ఎషీల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా వైద్యాధికారి జువేరియా, డిపివో వీరబుచ్చయ్య, జిల్లా వైద్యాధికారులు, సిడిపివోలు పాల్గొన్నారు.

# అక్రమణకు గుర్తైన పాతదారిని పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం

## వార్త స్పందన

### - త్వరగా హద్దులు నిర్ణయించాలి - ఎమ్మెల్యే సుంకె



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో పాత నక్షా బండ్లబాట అక్రమణకు గురైందని అన్ని కుల సంఘాలు హద్దురాళ్లను నిర్ణయించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేదని, అధికారులు స్పందించాలనే ప్రభాతవార్త ఈ నెల 29న అక్రమణకు గురైన నక్షా బండ్లబాట శీర్షికన ప్రచురితం కావడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. ఈమేరకు మండల తహసీల్దార్ సర్వేయర్‌తో స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసకున్నారు. అదేసమయంలో చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అక్రమణకు గురైన స్థలానికి చేరుకుని కుల సంఘాల నాయకులతో మాట్లాడి అక్రమణకు గురైన విషయాన్ని తెల్సుకున్నారు. గతంలోనే ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అక్రమణకు గురైన పాతదారిని హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్‌కు, జిల్లా అదనపు కలెక్టర్‌కు తెలిపారు. రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి త్వరగా హద్దులను నిర్ణయించి సమస్యను పరిష్కారించాలని సూచించారు. ఈ సందర్భంగా గతంలో ఎ.డి. నిర్ణయించిన హద్దురాళ్లను గ్రామస్తులు మండల తహసీల్దార్ అంబటి రజిత, సర్వేయర్‌లకు చూపెట్టారు. అ పరిసరా ప్రాంతాలను రెవెన్యూ యంత్రాంగం క్షుణ్ణంగా పరిశీలించారు. దసరా తర్వాత సర్వే చేస్తామని గ్రామస్తులకు రెవెన్యూ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరలో సమస్యకు పరిష్కారం ఏర్పడుతుందని కుల సంఘాలు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, టిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చీకట్ల రాజశేఖర్, కుల సంఘాల నాయకులు చీకట్ల లచ్చయ్య, మంద అంజయ్య, గొలిపెల్లి మోహన్, కల్లెపెల్లి కనుకయ్య, కొలపురి విజయ్ కుమార్, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో సైలెంట్ ఏజెంట్లు చెరశాలల పాలేనా ?

### - మేక తోలు కప్పుకున్న తోడేళ్లు - దొంగకు తేలు కుట్టిన వైనం
### - రోజుకో మలుపు తిరుగుతున్న మాఫియా వివాదం




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల మాఫియాపై ఉచ్చు బిగుస్తుంది. ఈ మాఫియాలో అనేక రంగాలకు చెందిన సైలెంట్ ఏజెంట్లు ఉన్నారని పోలీసు వర్గాలు గుర్తించినట్లు సమాచారం. ఈ ఉద్యోగాల దందాలో కొంత మంది అనేక రకాల ఆశల పల్లకిలో సంచరిస్తున్నారు. ఎప్పుడూ అపరిమితమైన డబ్బులు చూడని వారికి విపరీతమైన డబ్బులు చేతికి వచ్చింది. ఈ విధంగా అపరిమితమైన డబ్బులు చేతికి రావడంతో వారు భూములు కొన్నారు. మంచి మంచి ఇండ్లు నగరాలలో కొనుగోలు చేశారు. అపార్ట్మెంట్‌లను కొనుగోలు చేశారు. ఖరీదైన కార్లు కొని విలాసవంతమైన జీవితం కొన్ని నెలలు గడిపారు. అయితే ప్రస్తుతం జైలులో ఉన్నారు. త్వరలోనే బయటికి వస్తారు కానీ వీరి జితాలు ఏ విధంగా మారాయో వీరు ఎవరినైతే మోసం చేసి డబ్బులు తీసుకున్నారో వారి జీవితాలు పూర్తిగా తలకిందులు అయ్యాయని చెప్పవచ్చు. ఇప్పుడు ఇక్కడ లక్షల రూపాయలు దళారులకు ఇచ్చి ఉద్యోగం కోసం విసిగి వేసారి పోయారు. వీరి జీవితాలను తల క్రిదులు చేసిన వారిపై పోలీసు శాఖ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టింది. ఈ మాఫియాలో భయటి ప్రపంచంలో గౌరవ ప్రదంగా ఉంటున్న వారు సైతం కొన్ని కేసులు దళారులకు అప్పగించారు. ఇలా అప్పగించిన వారు ఒక్క కేసును ఒకటి లేదా రెండు ఆపైన లక్షల రూపాయలు కమీషన్లుగా తీసుకున్నారు. ఇందులో కొంత మంది అయిదు, ఆరు నుంచి పది ఆ పైన కేసులు దళారులకు అప్పగించారు. వీరి చేతికి మట్టి అంటనట్లుగానే వ్యవహరించారు. కానీ పాపం అంతా వీరిదే అని కేసు దర్యాప్తు చేపట్టిన నిఘా విభాగం అధికారులు భావిస్తున్నారు. వీరు భయటి ప్రపంచంలో పెద్ద మనుషులుగా వ్యవహరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా అందులో ఉన్నారు. ఇక వారి జాబితాను సిద్ధం చేశారు. ఈ మేక వన్నె తోడేళ్ల ఇక చెరసాలల పాలు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇక్కడ ఒక చిక్కు కనిపిస్తుంది. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న వారు బయటికి వచ్చి వారు నోరు విప్పితే కొన్ని అత్యంత ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తాయి. అప్పుడు అసలు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. ఎవరెవరూ ఎంతెంత అన్న విషయాలు బట్టబయలు అవుతాయి. ఇక అప్పుడు దొంగకు తేలు కుట్టిన సన్నివేశం బట్టబయలు అవుతుంది. ఏది ఏమైనప్పటికీ ఈ విషయం పూర్తి బట్టబయలు అయితే ఇక్కడి రాజకీయాలలో అనేక మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ఘనంగా కలెక్టర్ ఆర్వి కర్ణన్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ జన్మదినం పురస్కరించుకుని టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆద్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేయించి పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సమస్యలపై జిల్లా టిఎన్జీవోలతో సమావేశం ఏర్పాటు చేసి సాధక బాధకాలు తెలుసుకుని పరిష్కరించాలని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీశ్వర్, దారం శ్రీనివాస్‌రెడ్డిలు అభ్యర్థించారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమలో జిల్లా అడిషినల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్, టీఎన్జీవోస్ నాయకులు ముప్పిడి కిరణ్‌కుమార్, నాగుల నర్సింహస్వామి, రాగి శ్రీనివాస్, మహిళా నాయకులు శారద, సునీత, కిషన్, మన్మిత్, నాలుగోతరగతి ఉద్యోగుల అధ్యక్షులు కోట రామస్వామి, సతీష్, అంగన్వాడీ టీచర్స్ లలిత మేరీ, స్వరూప తదితరులున్నారు.



## మన ఊరు మన బడి పనులను
# పరిశీలించిన డిఇవో

**గంగాధర,ప్రభాతవార్త:** గంగాధర మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లావిద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు శుక్రవారం పరిశీలించారు. పాఠశాల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మౌళిక సదూపాయాలను ఏర్పాటుకు ప్రభుత్వం కీషి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో గంగాదర సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు, తదితరులు ఉన్నారు.

## వెంకటాపూర్ - రగుడు బైపాస్ నిర్మాణ పనులను
# త్వరగా పూర్తి చేయండి

### - అక్టోబర్ రెండో వారంలోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
### - నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలను త్వరగా పూర్తి చేయాలి
### - రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** వెంకటాపూర్ - రగుడు బైపాస్ నిర్మాణ పనులను అక్టోబర్ రెండో వారంలోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్ జిల్లాలో రహదారులు, భవనాల శాఖ పనుల ప్రగతిపై ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రగుడు, ఎల్లమ్మ జంక్షన్ బైపాస్ విస్తరణ, అభివృద్ధి పనులు నవంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొదురుపాక, వెంకట్రావుపల్లి, రాళ్లపేట, ఎల్లారెడ్డిపేట రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయలన్నారు. జిల్లాలో చేపడుతున్న 8 బిటి రెన్యువల్ పనులకు సంబంధించి గుత్తెదారుతో అగ్రిమెంట్ పూర్తి చేసుకుని త్వరగా పనులు ప్రారంభించాలని తెలిపారు. ఎల్లారెడ్డిపేటలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎల్లారెడ్డిపేట-మరిమడ్ల గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న నాలుగు బ్రిడ్జి పనులను తొందరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణంలో మూలవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులు ఆలస్యం కావడం వలన పనుల బాద్యత నుంచి తప్పిస్తే కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించినందున కౌంటర్ ఆపిడవిట్ దాఖలు చేసి స్టే ఎత్తి వేసేలా చూడలన్నారు. జిల్లాకు సంబంధించి చీఫ్ ఇంజనీర్ వద్ద ప్రతిపాదనలను త్వరిగతిన ఆమోదం వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇంజనీర్లకు సూచించారు. అటవీ శాఖ అనుమతులు త్వరగా వచ్చేలా కృషి చేయాలని, అగ్రిమెంట్ దశలో ఉన్న పనులకు సంబందించి వెంటనే అగ్రిమెంట్ పూర్తి చేసుకుని వెంటనే పనులను ప్రారంభించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఈఈ కిషన్, డిఈఈలు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులంటే సిఎం కేసిఆర్‌కు ఎంతో ప్రేమాభిమానం

### - తెరాస జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులంటే సిఎం కెసిఆర్‌కు ఎంతో ప్రేమాభిమానమని తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని వద్ద శుక్రవారం నిర్వహించిన అమ్మవారి బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకల జనుల సమ్మెతో తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన సింగరేణి కార్మికులంటే సిఎం కెసిఆర్‌కు ఎంతో అభిమానమని, అందుకే వారి కోసం అనేక హక్కులను అమలు పరిచారని అన్నారు. అమ్మవారి కృప, దయ సింగరేణి ఉద్యోగులు, రామగుండం ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావ్, ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, నాయకులు గండ్ర దామోదర్ రావు, వడ్డెపల్లి శంకర్, తదితరులున్నారు.

**ఆసరాతో అండగా సిఎం కెసిఆర్...:** వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఆసరా ఫెన్షన్‌తో సిఎం కెసిఆర్ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 35వ డివిజన్‌లో లబ్ధిదారులకు ఆసరా కార్డులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావుతోపాటు తదితరులున్నారు.



# నేడే సద్దుల బతుకమ్మ వేడుకలు...

**- తీరొక్క పూలతో మహిళల ఆటపాట...**

**- 22 లక్షలతో ఏర్పాట్లు పూర్తి...**

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ పట్టణంలో నేడు సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. బతుకమ్మ పండుగకు 22 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆడుకునేందుకు బతుకమ్మ తెప్ప వద్ద వాగును చదును చేయించారు. భారీ విద్యుత్ దీపాలను అమర్చారు. బతుకమ్మ తెప్పకు రంగులు అద్దారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో గుంతలను మొరంతో పూడ్చి వేశారు. వాగులో బతుకమ్మ తెప్ప వద్ద మహిళలు బతుకమ్మ నిమజ్జనం చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ పండుగ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ అధికారులు పనులను పర్యవేక్షించారు. మహిళలు ఎంతో ఇష్టంతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**వేములవాడలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత...**

బొడ్డెమ్మ పండుగ ఏడు రోజుల అనంతరం పెత్రమాసతో ఆరంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఏడు రోజుల కార్యక్రమాలు ఒక్కొక్కరోజు ఒక్కో ప్రత్యేకతను సంతరించుకుంటాయి. తెలంగాణ రాష్ట్రమంతటా తొమ్మిది రోజులకు సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. వేములవాడలో ఏడు రోజులకే బతుకమ్మ పండుగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ ఉంది. ఏడు రోజుల బతుకమ్మ పండుగలో మొదట ఆరు రోజులు ఇంటి దగ్గరే బతుకమ్మ ఆడి వేములవాడ రాజన్న ఆలయ ధర్మగుండంలో నిమజ్జనం చేస్తారు. ఏడవ రోజు సద్దుల బతుకమ్మను వేములవాడ మూలవాగులో నిమజ్జనం చేస్తారు.

**ఆత్మీయ అనుబంధాలు చాటే బతుకమ్మ పండుగ**

ఆత్మీయత అనుబంధాలను చాటిచెప్పే బతుకమ్మ పండుగకు కుల-వర్గ ప్రాంతీయ తత్వాలకు అతీతంగా పిల్లలు పెద్దలు కలిసి చేసుకునే విశిష్టత బతుకమ్మ పండుగకు లభిస్తుంది. పసుపు కుంకుమలను పడతులు పది కాలాల పాటు పచ్చగా ఉండాలని కోరుతూ గౌరీదేవికి పూజలు చేస్తారు. సాంప్రదాయబద్ధంగా ఆనందోత్సవాల మధ్య ఏడు రోజుల పాటు ఎంతో కళాత్మకంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను వివిధ రకాలుగా చేసుకునే ప్రాధాన్యత బతుకమ్మ పండుగకు ఉంది.

**బతుకమ్మ నిమజ్జనానికి పోలీసుల బందోబస్తు...**

శనివారం జరిగే సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రధాన రహదారుల గుండా బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. బతుకమ్మలకు స్వాగతం పలికే పాటలు, మైకులు, డీజేలు ఏర్పాటు చేయనున్నారు.



## టిఆర్ఎస్ ప్రభుత్వంతో పల్లెల చిత్రం మారిపోయింది

**- ఎంపీపీ పడిగెల మానస రాజు, ఎంపీటీసీ బైరినేని రాము, సర్పంచ్ అవినాష్‌రెడ్డి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

టిఆర్ఎస్ ప్రభుత్వంతో పల్లెల చిత్రం పూర్తిగా మారిపోయిందని ఎంపీపీ పడిగెల మానస రాజు అన్నారు. మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో



శుక్రవారం మల్లన్న దేవాలయం ఆవరణలో ఎంపీపీ స్థానిక ఎంపిటిసి బైరినేని రాము, సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడి ్డలతో కలిసి కొత్తగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పట్టణాలకు ధీటుగా పల్లెల స్వరూపాలు పూర్తిగా మారిపోయాయని అన్నారు. మండల పరిషత్ నిధుల నుండి రూ.2 లక్షలతో చిన్నలింగాపూర్ గ్రామంలోని మల్లన్న దేవాలయంలో నూతనంగా రెండు హైమాస్‌లైట్లు, మరొక రూ. 2 లక్షలతో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో 20 కొత్త లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో మొదలైన పలెల ప్రగతి కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పల్లె క్రృతి వనాలు, వైకుంఠధామాలు, నర్సరీలు, మండలానికి ఒకటి చొప్పున బృహత్ పల్లె ప్రకృతివనం లాంటి తదితర అభివృద్ధి పనులతో పల్లెలన్ని అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మల్లన్న దేవాలయం ఆవరణలో మహిళలు బతుకమ్మ ఆట ఆడుకోవడానికి వీలుగా అన్ని రకాలుగా బాగుటుందని స్థానిక ఎంపిటిసి నిర్ణయం తీసుకొని ఇక్కడ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకా కూడా చిన్నలింగాపూర్ గ్రామానికి ముందు ముందు మండల పరిషత్ నిధుల నుండి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల నుండి మా గ్రామానికి నిధులు మంజూరు చేసి మా గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడానికి సహకరిస్తున్న ఎంపీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ ఎంపీటీసీ స్యాగ దేవేందర్, టిఆర్ఎస్ రైతు సెల్ విభాగం మండల అధ్యక్షుడు మహిమల మోహన్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేగుల అనిల్, టిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు బొలవేని ఎల్లం యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా....

**- సీసీ కెమెరాల పేరుతో కాలయాపన చేస్తున్న ఫారెస్ట్ అధికారులు**

**- ఫారెస్ట్ అధికారుల తీరుతో చిరుతకు బలైపోతున్న పశువులు**

**- మనుషుల ప్రాణాలు పోతే తప్ప స్పందించరా అని ప్రశ్నిస్తున్న ప్రజలు**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండలంలోని గోపాలపల్లె తండాకు కూతవేటు దూరంలో భూక్య కిష్టునాయక్‌కు చెందిన పశువుల దొడ్డి వద్ద కట్టేసిన దూడపై చిరుత దాడిచేసి చంపేసిందని ఆరోపిస్తూ ఆవేదన వ్యక ్తం చేశాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీశైలం సంఘటన జరిగిన దానిపై పరిశీలించి పై అధికారులకు నివేదిస్తామని తెలిపారు. కాగా మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతంలోని గ్రామాల్లో ప్రజలు రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో జరిగిన సంఘటనలు కావచ్చు చిరుత కనబడిందని అక్కడి వారు తెలిపిన ప్రాంతాలను ఒకసారి పరిశీలిస్తే కొత్తపల్లి, ముచ్చర్ల, గోపాల్‌పల్లె, ఛీకోడులు జిల్లాకు సరిహద్దు ప్రాంతాలకు దగ్గరలో ఉండడం, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అచ్చుమాయిపల్లె జిల్లా సరిహద్దు పక్కనే ఉండడంతో ఎప్పుడు ఏ గ్రామ సరిహద్దులోకి చిరుత వస్తుందోనని హడలిపోతున్నారు.

**కెమెరాలు పెట్టడం కాదు బంధించాలి....**

ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన గోపాల్‌పల్లె గ్రామ సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ మా పల్లెలో ఇంటి పరిసరాలకు సుమారు 200 మీటర్ల దూరంలోనే సంఘటన జరగడంతో ప్రజలు రైతులు భయాందోళనకు గురవుతున్నారని చిరుత వల్ల మాకు ప్రాణహాని కలిగే అవకాశం ఉందని పండగ పూట బతుకమ్మ పువ్వుకోసం అడవిలోకి ప్రజలు వెళ్ ్ల అవకాశం ఉంది కాబట్టి తక్షణమే అటవీశాఖ అధికారులు స్పందించి కెమెరాలు పెట్టడంతో సరిపెట్టకుండా బోనులో బంధించి సుదూర అటవీ ప్రాంతానికి తరలించాలని అధికారులను కోరారు.

**అధికారుల తీరు మారదా...**

ముస్తాబాద్ మండలం అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మూగజీవాలపై ఇన్నిసార్లు చిరుత దాడిచేసినా సీసీ కెమెరాలు పెట్టిస్తామని అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మనుషుల ప్రాణాలు పోతే తప్ప స్పందించరా అని ఫారెస్ట్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జనసంచారం ఉన్న ప్రాంతం నుండి చిరుతను అటవీ ప్రాంతానికి తరలించాలని లేనిపక్షంలో అటవీశాఖ అధికారుల పనితీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

**నిబంధనల ప్రకారం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం....**

ఈ సంఘటనపై డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలిని ఫోన్లో వివరణ కోరగా ఏ ప్రాణి ప్రాణం పోయినా బాధాకరమైన విషయమేనని అటవీశాఖ అధికారులు స్పందించడం లేదనడంలో నిజం లేదని జరుగుతున్న సంఘటనలను ఎప్పటికప్పుడు పై అధికారులకు నివేదిస్తూ అటవీశాఖ నియమ నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నామని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న మాట నిజమే కానీ అందుబాటులో లేకపోవడంతో ఒక్కరోజు మాత్రమే ఆలస్యం జరిగిందని రేపటిలోగా ఖచ్చితంగా సీసీ కెమెరాలు అమర్చి పులియొక్క జాడను తెలుసుకునే ప్రయత్నం చేస్తామని తదుపరి పై అధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, పాడిపశువులను, గొర్రెల మందలను అటవీ సమీపంలో ఉంచకూడదని గ్రామంలో దండోరా వేయించాలని సర్పంచ్‌కు సూచించామని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా గడ్డం మధుకర్(చోటు) నియామకం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా గడ్డం మధుకర్(చోటు) నియామకమయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, తెలంగాణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ వాహనాన్ని ముట్టడించిన మత్స్యకారులు

**- నూతన మహిళా మత్స్యకార సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్**

*రుద్రంగి, ప్రభాతవార్త :*

తప్పుడు సంతకాలతో కొంతమంది మత్స్యకారుల మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారని వెంటనే అట్టి సంఘాన్ని రద్దుచేసి అందరి సభ్యులతో నూతన మత ్స్యకారుల మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ వాహనాన్ని అడ్డుకొని గంగపుత్రులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే గత రెండు మూడు సంవత్సరాల క్రితం కొంతమంది తప్పుడు సంతకాలతో మహిళా మత ్స్యకారుల సంఘాన్ని ఏర్పాటు చేశారని ఫిర్యాదు మేరకు విచారణ నిమిత్తం శుక్రవారం రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ స్థానిక తహసీల్దార్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సర్పంచ్ తర్రె ప్రభలత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. మహిళలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది తప్పుడు మార్గంలో దొంగ సంతకాలతో మహిళా సొసైటీ ఏర్పాటు చేశారని అట్టి సొసైటీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 25 మందితో ఏర్పాటు చేసిన మహిళలతో ప్రత్యేక విచారణ చేపట్టి తప్పుడు సంతకాలతో సొసైటీ ఏర్పాటు చేస్తే అట్టి సొసైటీని తక్షణమే రద్దుచేసి అందరి సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



## జమ్మికుంటలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా హోరెత్తిన ఏజెంట్ల నినాదాలు

### -- నల్ల బ్యాడ్జీలతో 30వ రోజు కొనసాగిన ఎల్ఐసి ఏజెంట్ల రెస్ట్ డే, ధర్నా, నిరసనలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఎల్ఐసి ఏజెంట్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. ఇన్సూరెన్స్ రంగంలో దిగ్గజమైన ఎల్ఐసికి పునాదులైన ఏజెంట్లు పసలేని విధానాలతో ప్రస్తుతం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని యూనియన్ నేతలు వాపోయారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. డిమాండ్ల సాధన కోసం ఏజెంట్లు చేసిన నినాదాలు మిన్నంటాయి దీంతో ఐఎల్సి కస్టమర్లు వారి నిరసన కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీ దారుల జీఎస్టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మినస్సారెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల గ్రాడ్యుకేట్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లకు మద్ధతుగా ఆల్ ఇండియా లియాఫీ అధ్యక్షులు సింగారపు శ్రీనివాస్, మాధవరావు ముఖ్య అతిధులుగా హజరయ్యారు. ఏజెంట్లకు దిశా నిర్ధేశం చేశారు. హుజురాబాద్ లియాఫీ అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్గేటి కుమారస్వామి, జక్క శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముకిరాల సంపత్ రావు, ఏబూసి శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, బవానంద స్వామి, రమేష్, దేవాల్ రెడ్డి, ఏజెంట్లు పాల్గొన్నారు.



## చెరువులను రక్షించి కాపాడాల్సిన బాధ్యత మన అందరిది

### -- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

చెరువులను రక్షించి కాపాడాల్సిన బాధ్యత మన అందరిదని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ సేవా పక్షం చెరువుల శుద్ధికరణ కార్యక్రమంలో భాగంగా బిజెపి ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల కేంద్రంలోని చెరువు వద్ద శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా కొత్తపల్లి చెరువును శుద్ధికరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో చెరువులను రక్షించి కాపాడుకోవాల్సిన బాధ్యత ఆ గ్రామ ప్రజలందరిపై ఉందన్నారు. చెరువులను కలుషితం చేయకుండా, వ్యర్థాలు దరిచేరకుండా సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తపల్లి చెరువు చెత్తాచెదారంతో నిండిపోవడంతో బిజెపి ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ ఆధ్వర్యంలో చెరువును శుద్ధికరణ చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, ప్రశాంత్, కొత్తపల్లి పట్టణ అధ్యక్షులు కెంచ శేఖర్, మధు, రాములు, రవి ప్రసాద్, చంద్రమౌళి, ప్రదీప్, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, హరిప్రసాద్, రాజమౌళి, వేణు, శ్రావణ్, శ్రీనివాస్, లక్ష్మిరాజ్యం, మునిందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తాం

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

పట్టణ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తామని కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అన్నారు. శుక్రవారం 4వ వార్డు కౌన్సిలర్ జేరిపోతుల అంజలితో కలిసి 16 లక్షలతో నిర్మించనున్న ఉప ఆరోగ్యకేంద్రానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి గంగుల కమలాకర్ ఆశీర్వాదంతో పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గత కొన్ని రోజులుగా 4వ వార్డులో ప్రైవేట్ భవనాల్లో ఉప ఆరోగ్య కేంద్రం నిర్వహించడం వల్ల ఇబ్బంది ఏర్పడడంతో మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్ళడంతో వారు స్పందిస్తూ నేషనల్ హెల్త్ మిషన్ నుండి 16 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ భవనం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామని, 12 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, మురికి కాలువ పనులను పరిశీలించి నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ఊరి పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ కోసం లక్ష యాభై వేలతో చేపట్టనున్న పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైధ్యాధికారి వంశీకృష్ణ, కౌన్సిలర్ వేణు, టిఆర్ఎస్ నాయకులు బండ గోపాల్ రెడ్డి, జేరిపోతుల శ్రీకాంత్, గున్నాల రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్ మహమ్మద్ ఆసన్, గ్రామస్థులు నారాయణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మల్లయ్య,



## పల్లెల బెల్టు షాపులకు అడ్డగోలుగా లిక్కర్ రవాణా...!!!!

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలంలోని అన్ని గ్రామాలలో మూడు పువ్వులు... ఆరు కాయలుగా సాగుతున్న బెల్టు షాపుల దందాకు దసరా పండుగ తోడు కావడంతో పల్లెల్లో కిక్ ఇవ్వడానికి పెద్ద ఎత్తున నిల్వలను చేసుకుంటున్నారని సమాచారం. అక్రమంగా ఊరికి కనీసం 10 బెల్టు షాపులు వాడవాడనా వెలిసినా ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికే బెల్ట్ షాపుల దందా వెనక కొంత మంది నాయకులు, అధికారుల హస్తం ఉండడం వల్లనే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని కూడా ఆరోపణలు వస్తున్నాయి. బీరు, క్వార్టర్ బాటిల్‌కి ఏకంగా అదనంగా 50 రూపాయల వరకు వసూలు చేస్తూ ఎనీటైం మందు పల్లెల్లో లభిస్తుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ముందే దసరా పండుగ కావడం దీనికి తోడు గత రెండేళ్ళుగా కోవిడ్ వల్ల పండగ లేక దూరంగా ఉన్న మద్యం ప్రియులకు ఈసారి పండుగను పెద్ద ఎత్తున జరుపుకునే వీలున్నందున దీని ఆసరా చేసుకుని గ్రామాల్లో తమ అమ్మకాలను రెట్టింపు స్థాయిలో అమ్మకాలు చేసుకోవడంతో పాటు ఇతర మద్యాన్ని కూడా జోడించి అమ్మేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మద్యం షాపుల నిర్వాహకులకు సంబంధిత అధికారుల అండదండలు కూడా తోడు కావడం వల్ల బెల్ట్ షాపుల నిర్వాహణ యదేచ్ఛగా సాగుతున్న పట్టించుకునే నాథుడు లేడని విమర్శలు కూడా ఉన్నాయి. ముడుపులు అందుకుంటున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తూ బెల్ట్ షాపుల పట్ల ఉదాసీనత వహిస్తున్నారని, తద్వారా గ్రామాల్లో అనవసర ఘర్షణ, వాగ్వాదాలు గొడవల కారణంగా పోలీస్ కేసులు కూడా అవుతున్న ఎక్సైజ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని కూడా ఆరోపణలు విపరీతంగా వస్తున్నాయి, కాగా దసరా పండుగను పురస్కరించుకుని గ్రామ గ్రామాన ఈసారి పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు సాగించేందుకు ప్రణాళిక ప్రకారంగా వాహనాలలో పెద్ద ఎత్తున నిలువలను సరఫరా చేస్తున్నట్లు కూడా తెలిసింది. అనుమతి లేకుండా అడ్డగోలుగా మద్యం నిలువలను ఉంచడం చట్ట ప్రకారంగా నేరం అని తెలిసి కూడా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై కన్నెత్తి చూడడం లేదని అధికారుల అవినీతి వల్లనే ఈ స్థాయికి చేరుకుందని కూడా ఆరోపణలు వస్తున్నాయి.

## జమ్మికుంటలో సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగ



పురస్కరించుకుని ఆడపడుచులు బతుకమ్మ ఆడుకొనుట కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో, నాయిని చెరువు వద్ద మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వార్డ్ కౌన్సిలర్లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మ వేడుకలు జరుపుకోవడానికి స్థల పరిశీలన చేసి మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్‌లో పెన్షన్ కార్డ్స్ పంపిణీ చేసిన ఎంపిపి శ్రీలత

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పెన్షన్ కార్డ్స్ కొత్తపల్లి



ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ లబ్ధిదారులకు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ తెలంగాణ వచ్చినప్పటి నుండి పేద ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, ఉచిత విద్యుత్ మొదలగు కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉల్లేందుల రాజమ్మ, ఏఎంసి చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ సర్పంచులు శేఖర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు తిరుపతి, శ్రీనివాస్, ఆంజనేయులు, లింగయ్య, కార్యదర్శి శ్రవణ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

*మల్యాల, ప్రభాత వార్త:*

దేవి శరన్నవరోత్రోత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో మార్కండేయ గుడి ఆవరణలో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో శుక్రవారం దుర్గాదేవి బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శినమిచ్చారు. ఈ సందర్భంగా నవదుర్గా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో భక్తులు దుర్గా మాతకు గాజుల అలంకరణతో పాటు కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్యాల మండల పద్మశాలి సంఘం నాయకులతో పాటు వివిధ కుల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త





# తెలంగాణ ప్రజలకు అండగా టీఆర్ఎస్

**★ ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృషితో తెలంగాణ అభివృద్ధి చేస్తూ ఆర్థిక సంపదను సృష్టించుకుంటూ తెలంగాణ ప్రజలకు అండగా ఉండడం జరుగుతుందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజాస్వామ్య పాలనతో ఉచిత సంక్షేమ పథకాలను అందిస్తుంటే అడ్డుకునే ప్రయత్నంలో బీజేపీ నాయకులు కుట్రలు చేస్తూ ధర్నాలకు పూనుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జైనథ్ మండలంలోని పిప్పర్‌వాడలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆసరా పింఛన్ల కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగరామన్న పాల్గొన్నారు. ఆసరా ఫించన్ సంబంధించిన నూతన అర్హత గల లబ్దిదారులను గుర్తించి 1293 ఆసరా కార్డులను ఎమ్మెల్యే జోగురామన్న లబ్దిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అందుతున్నాయన్నారు. 23రాష్ట్రాలలో బీజేపీ ముఖ్యమంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎందుకు అందించలేకపోతున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అలాగే నూతన లబ్దిదారులతో పాటు పాత వారికి సైతం కొత్త కార్డులను అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల అరుంధతిరెడ్డి, ఎంపీడీఓ గజానన్, పీడీ కిషన్, వైస్ ఎంపీపీ విజయకుమార్, సర్పంచ్ సంతోష్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు లింగారెడ్డి, చంద్రయ్య, ఊశన్న, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీ, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జైనథ్, ప్రభాతవార్త

దీపాయిగూడ గ్రామానికి చెందిన ఎ.నిచల్ తండ్రి శ్రీనివాస్, నిచల్ అనారోగ్యం బారినపడి ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వీరు ముఖ్యమంత్రి సహాయ నిధికు దరఖాస్తు చేసుకోగా వీరికి (2500) చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బొల్లి గంగన్న, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిరికొండ మండల నాయకులు బీజేపీలో చేరిక

సిరికొండ, ప్రభాతవార్త

మండలంలో రాంపూర్(బి) ఉపసర్పంచ్, పలువురి గ్రామస్తులు సుమారు 200 మంది మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాథోడ్ రమేశ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనలో ఆదివాసీ గిరిజనులు వంచనకు గురయ్యారన్నారు. ఆదివాసీ భూములకు పట్టాలు లేని కారణంగా వారు పండించిన పంటలకు నేరుగా అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. వారి పంటను వేరే వారు పేరున అమ్ముకోవాల్సిన దయనీయమైన పరిస్థితి. తెలంగాణ సాధనలో మనమందరం కుటుంబ సమేతంగా పోరాటాలు చేస్తాము కానీ దాని ఫలితం కేవలం కల్వకుంట్ల కుటుంబ మాత్రమే అనుభవిస్తుందన్నారు.

**పేదలను విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వం : పాయల్ శంకర్**

కేసీఆర్ పాలనలో పేదలు, రైతులు సామాన్యులు ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులకు గురై ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి నెలకొందని జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. ఎక్కడ కేంద్ర ప్రభుత్వానికి పేరు వస్తుందో, బీజేపీ సర్కారుకు ఆదరణ పెరిగితే తన ఫొటోలకు పాలాభిషేకం చేసేటోల్లో దిక్కుండారనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అముల్, రాజలింగు, సేకవత్, మరప రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం దుర్గామాతను పాయల శంకర్ దర్శించుకున్నారు.

## ఎంపి సోయంబాపురావు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్త బిజెపిలో చేరిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామిక వేత్త బద్దం భోజారెడ్డి ఎంపి సోయంబాపురావు సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. భైంసా మండలం హరియాలీ ఫంక్షన్‌హాల్‌లో ఎంపి సోయంబాపురావు సమక్షలో బిజెపి కండువాను బద్దం భోజారెడ్డి పుచ్చుకోవడం జరిగింది. బిజ్జూర్ గ్రామానికి చెందిన మరికొందరూ ఎంపీ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భోజారెడ్డి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ కోసం ఒక సైనికుల్లాగా పనిచేస్తానని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, మండల అధ్యక్షులు భూమేష్, మోహన్‌రావుపటేల్, బిజెపి కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.





## బతుకమ్మ చీరల పంపిణీ

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ నర్మద పెంటన్న, ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎం సంతోష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి రజిత, కోశాధికారి పంచపూల, వీఓఏలు దత్తు, మంజుల, మహిళలు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన సరసన్ నారాయణరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగురామన్న శుక్రవారం ఉదయం వారి గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన సంతాపాన్ని ప్రకటించారు. వారితో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లింగారెడ్డి, సునంద తదితరులు ఉన్నారు.

మండలంలోని కేదాపూర్ గ్రామంలో గ్రామ పెద్ద అయిన బిబెకర్ సురేష్ వాళ్ల అమ్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జోగురామన్న పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, నాయకులు కేశవ్ తదితరులు ఉన్నారు.



# వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

**☆ కోసిని మిత్ర కాలనీలో దుర్గాదేవికి పూజలు చేసిన ఎమ్మెల్యే సతీమణి రమాదేవి**



కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంతో పాటు పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంరించి భక్తులు పూజలు చేస్తున్నారు. సాయంత్రం దాండియా ఆటలు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని కోసిని మిత్ర కాలనీలోని దుర్గాదేవికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పలు మండలాల్లో జిల్లా పాలనాధికారి ఆకస్మిక తనిఖీలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

మన ఊరు మనబడి, మనబస్తీ మనబడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మామడ, ఖానాపూర్, కడెం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌళిక వసతులు, మరమ్మత్తు పనులను జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ, అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌళిక వసతుల నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా పాలనాధికారి ఆకస్మికంగా పర్యటించి పనుల తీరును పరిశీలించారు. పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటు నేపథ్యంలో ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్, కడెం మండలంలోని లింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో రిపేర్ వర్క్స్, సీలింగ్, టైల్స్, విద్యుత్, తాగునీటి టాప్స్, మరుగుదొడ్లు, ప్రహారీలు, తరగతి గదులలో ఫ్లోరింగ్ తదితర వాటిని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జిల్లా పాలనాధికారి వెంట రెవెన్యూ డివిజినల్ అధికారి తుకారాం, తహసిల్దార్, సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు పూర్తి

లోకేశ్వరం, ప్రభాతవార్త :



గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో శనివారం రోజు జరుగబోయే బతుకమ్మ సంబరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని సర్పంచ్ సౌజన్య కపిల్, వీడీసి చైర్మెన్ విజయ్‌రావు, కోశాధికారి భూమేష్‌లు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టి నిర్వహిస్తున్న తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేక పండగ బతుకమ్మ అని ఈ ఉత్సవాలలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని గ్రామ ప్రజల సౌకర్యార్థం బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రదేశంలో మంచినీళ్ల సదుపాయం, లైటింగ్స్‌తోపాఉట బతుకమ్మలను చెరువులోకి తీసుకువెళ్లేందుకు ప్రత్యేకంగా మనుషులను ఏర్పాటు చేశామని మహిళలు, యువతులు, పిల్లలు, అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.



## దళితబంధు దేశానికే ఆదర్శం : లోలం శ్యాంసుందర్

లోకేశ్వరం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి యావత్ దేశానికే ఆదర్శమని జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు లోలం శ్యాంసుందర్ అన్నారు. లోకేశ్వరం మండలంలోని ఎడ్దూర్, పొట్‌పెల్లి గ్రామాలలో దళితబంధు లబ్ధిదారుడు ఏర్పాటుచేసుకున్న ఆయిల్‌మిల్ యూనిట్ కేంద్రాన్ని మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, మండల నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశావ్యాప్తంగా గతంలో ఏనాడు ఏ ప్రభుత్వాలు అవలంభించలేని, ఆచరించని సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత తెరాసా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన కులాల వారైన దళితులను అభివృద్ధి చేసేందుకు రైతు బంధు పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 లక్షలు అందించి ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసరపు ద్వేషపూరిత రాద్ధాంతాలు చేస్తున్నాయని, ఎవరెన్ని చేసినా అధికారాన్ని చేపట్టేది తెలంగాణ ప్రభుత్వమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలిత భోజన్న, సర్పంచ్ రేఖ బాయి లక్ష్మణ్ పటేల్, ఎంపిడివో దేవెంధర్‌రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అశోక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి హన్మాండ్లు, నాయకులు ముత్యం, గ్రామాభివృద్ది కమిటి సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 5వరోజు స్కంధమాత అవతారంలో బాసర అమ్మవారు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం సరస్వతీ అమ్మవారు స్కంధమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేళలో ఆలయ వేద పండితులు మంత్రోశ్చరణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో మన రాష్ట్రం నుండే కాకుండా మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా బాసరకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో సోమయ్య తెలిపారు.

### భద్రత ఏర్పాట్లు చేశాం : ఏఎస్పీ కిరణ్ ఖారే...

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 2వ తేది మూలనక్షత్రం కావడంతో బాసర క్షేత్రంలో భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేశామని ఏఎస్పీ కిరణ్ ఖారే అన్నారు. శుక్రవారం బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయనవెంట ముదోల్ సీఐ వినోద్‌కుమార్, ఎస్సై మహేష్, తదితరులు ఉన్నారు.

## ఆడపడుచులకు పెద్దన్న కానుక బతుకమ్మ చీరలు

- జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎంపీపీ అడ్వల పద్మ రమేష్

లక్ష్మణచందా, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మణ చందా మరియు పొట్టపెల్లి గ్రామంలో జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎంపిపి అడ్వల పద్మ రమేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఆడపడుచులకు ప్రభుత్వం కానుకగా బతుకమ్మ చీరలు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు అందరూ బతుకమ్మ, దసరా పండుగలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాక్షించారు. స్థానిక పోచమ్మ ఆలయం వద్ద రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ మరియు మంత్రులు కేటిఆర్, ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేవాల మేరకు జమ్మి చెట్టు నాటడం జరిగింది. ప్రతీ ఊరిలో, ప్రతి గుడి వద్ద జమ్మి చెట్టు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుర కంటి ముత్యంరెడ్డి, ఉల్వాజీ హైమావతి రాజు, ఎంపిటిసి బూసి రామ మహేష్, ఎంపిడిఓ శేఖర్, ఎంపీడీఓ నసిరుద్దీన్, రైతు సమన్వయ సమితి చైర్మన్ సాతం గంగారాం, ఏపీఓ ప్రమిల, ఏపీఎం వాణిశ్రీ, టీఏ నారాయణ, ఈసీ ధినేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, రాజు, చిన్నరెడ్డి, భూమారెడ్డి, సాయన్న, నరేష్, రవీందర్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అడ్వల పద్మ రమేష్

## పాఠశాల పనులు త్వరగా పూర్తిచేయాలి

* ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ * మన ఊరు మన బడి పై సమీక్ష

లక్ష్మణచందా, ప్రభాతవార్త

మండలంలోని పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీపీ అడ్వాల పద్మ అధికారులకు సూచించారు. ఇటీవల పాఠశాలలో మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి అనే కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా మండలంలోని 11 పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ. 37 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో ఇటీవల మండలంలోని పలు పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యాయి. దీనిపై శుక్రవారం ఎంపీపీచాంబర్‌లో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పద్మ మాట్లాడుతూ మండలంలోని 11 పాఠశాలల్లో అదనపు గదులు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి ప్రహారిగోడ మరుగుదొడ్లు , వంటశాలలో వంటి పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓస రాజేశ్వర్, తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీడీఓ శేఖర్, స్థానిక సర్పంచ్ సురగంటి ముత్యం రెడ్డి, ఏఈలు, ఏపీవో ప్రేమల, ఏపీఎం వాణిశ్రీ, ప్రధానోపాధ్యాయులు మోహన్, అశోక్ వర్మ, సీఆర్‌పిలు, సుధాకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీలో ప్రవేశం కోసం అక్టోబర్ 15 వరకు గడువు పొడగింపు

కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి గాను డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు అక్టోబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ తూదూరు దత్తాత్రేయ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. బీఏ,బీకాం మరియు బీఎస్సి కోర్సుల్లో అడ్మిషన్‌లు గడువులోగా ఆన్‌లైన్‌లో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. అదే విధంగా 2వ, 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు అక్టోబర్ 15లోగా చెల్లించాలని తెలిపారు. ఇతర వివరాల కోసం సెల్ నెం. 9866398678ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

ముథోల్, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ది పనులను వేగంగా పూర్తి చేయాలని ముథోల్ మండల ఎంపీడీఓ సురేష్‌బాబు , తహసీల్దార్ శ్యామ్ సుందర్ సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బండి కార్యక్రమంలో ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్పంచ్‌లు, అధికారులు, హెచ్‌ఎంలు, ఎస్ఎంసి కమిటి సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా మండల ఎంపిడిఓ మైసాజి 14 పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ది పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా మున్సిపాలిటీల మాస్టర్ ప్లాన్ రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో 5 మున్సిపాలిటీల కమీషనర్లు చైర్‌పర్సన్‌లను సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన పురపాలక చట్టం ప్రకారం పట్టణాలలో ప్రణాళికాబద్ధంగా పట్టణాభివృద్ధికి పనులు చేపట్టాలని, జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు 20 సంవత్సరాలకు కార్యాచరణ రూపొందించాలని వచ్చే వారం ఎన్.ఐ.ఎ బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారుల ప్రక్రియ త్వరగా పూర్తి చేసి సోమవారం అందించాలని ఆదేశించారు. అన్ని పురపాలక సంఘాల కమీషనర్లు ఆయా శాఖలకు కేటాయించిన పనుల జాబితా పూర్తి వివరాలతో తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్‌లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మాస్టర్లతో సింగరేణి సంస్థకు ఆర్థిక నష్టం

**సింగరేణిలో గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసిన నాయకుల హవా...**

మందమర్రి, ప్రభాతవార్త

తెలంగాణలోని ఆరు జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి దాదాపు రెండు సంత్సరాలు కావస్తుంది. మరల గుర్తింపు సంఘం ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే పరిస్థితులు కనుచూపులో కూడా కనిపించడం లేదు దీనితో సంస్థలో కొన్ని కార్మిక సంఘాల హవా కొనసాగుతుంది. బెల్లంపల్లి డివిజన్‌లోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలతో పాటు ఇతర ఏరియాల్లో కూడా గుర్తింపు ప్రాతినిథ్య సంఘంతో పాటు ఇతర సంఘాలకు చెందిన ముఖ్య నాయకులు రోజూవారీగా మాస్టరు పడిపోతున్నారు. గనులపై డిపార్ట్‌మెంట్ వద్ద పనిచేస్తున్న ఆయకులకు వారి వృత్తికి సంబంధించిన పనులు చెబితే అధికారులతో గొడవలు పడుతున్న సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ వృత్తులకు సంబంధించిన నాయకులు అండర్ గ్రౌండ్ అలవెన్స్ పొందుతూ సర్ఫేస్‌లోనే చిన్న చిన్న పనులు చేస్తున్నారు. కార్మికులు వచ్చిన విషయాన్ని మరిచిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. అంతేగాకుండా గనుల వద్ద షిఫ్ట్ చేంజ్ కావాలన్నా ఏదైనా డిపార్ట్‌మెంట్‌లో వేయాలన్న అధికారులు నేరుగా నాయకులు చెప్తే చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు బావుల్లో ప్రాణాలను పణంగా పెట్టి నల్ల బంగారాన్ని వెలికి తీస్తూ దేశ సంపదకు మూల కారకులైన సింగరేణియులు ఇంకా అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. నాయకుల ఉచిత మాస్టర్లతో సింగరేణి సంస్థ నష్టాల ఊబిలోకి కూరకముందే దీనిని నివారించేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికైనా కొంత నియంత్రించాలని సింగరేణి సంస్థ శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.



## పలు గ్రామాల్లో ఎక్సైజ్‌శాఖ ఆకస్మిక తనిఖీలు

- ✷ భారీగా గుడుంబా స్వాధీనం, బెల్లం పానకం ధ్వంసం
- ✷ ఒకరి అరెస్టు, బైండోవర్, ఇద్దరి నిందితులు పరార్

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

రానున్న దసరా పండుగ సందర్భంగా గుడుంబా నిరోధానికై ఆదిలాబాద్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి జారీ చేసిన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున నిర్మల్ ఎక్సైజ్ శాఖ మరియు జిల్లా టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా మండలంలోని సింగాపూర్, రాజూరా చందునాయక్ తండాలలో ఆకస్మిక తనిఖీలు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సంతప్ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనిఖీల్లో సింగాపూర్ గ్రామానికి చెందిన బొజ్జా భారతి నిషేధిత గుడుంబా అమ్ముతుండగా అరెస్టు చేసి, సుమారు ఐదు లీటర్ల నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో హాజరు పరిచామని తెలిపారు. తాండాలో గుగులావత్ అమర్‌సింగ్ ఇంటి వద్ద సుమారు ఐదు లీటర్ల నిషేధిత గుడుంబా ఉన్న క్యాన్ స్వాధీనం చేసుకుని, పరారీలో ఉన్న అమర్‌సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం రాజూరా తండా, చందూనాయక్ తాండాలో గుగులావత్ విశాల్ ఇంటి వద్ద సుమారు ఐదు లీటర్ల నిషేధిత గుడుంబా అనగా ఐదు పాలిథిన్ కవర్లు ఉన్న ఒక చ ఏతి సంచిలో లభించగా స్వాధీనం చేసుకుని పరారీలో ఉన్న గుగులావత్ విశాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐలు రాయబారపు రవికుమార్, సుందల్ సింగ్ మరియు సిబ్బంది రాజశేఖర్, కమలాకర్, ఇర్ఫాన్, మదు, గౌతం, నిరోషా, వినీషా పాల్గొన్నారు.



## విద్యార్థులకు అందించే ఆహార విషయంలో పూర్తిస్థాయిలో జాగ్రత్త వహించాలి

**- జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లాలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు వెనుకబడిన తరగతుల వసతి గృహాలలో విద్యార్థులకు ఆహారం అందించడంలో ఉద్యోగులు, సిబ్బంది పూర్తిస్థాయిలో జాగ్రత్త వహించాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీ సంక్షేమ శాఖలు, టి.ఎం.ఆర్, ఈ.ఐ.ఎస్, టి.ఎన్.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ., టి.టి.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు, ఎం.కె.పి.టి.ఎన్, యు.ఆర్ఎన్., టి.ఎన్.ఎం.ఎన్ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్‌లకు జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో గల టి.ఎం.ఆర్ పాఠశాల జూనియర్ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఫుడ్ పాయిజనింగ్ కేసులను నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీ సంక్షేమశాఖలు, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్‌లు ఎం.జె.పి.టి. గురుకులాల కన్వీనర్ శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి ఫోక్స్ వారు పాటను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించడం

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని పల్లవి ఫోక్స్ వారు తంగేడు కొమ్మకు పూసిన పువ్వా అనే పాటను గౌరవ బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్య గారి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనకాపూర్ ఎంపీటీసీ లత-శంకర్ గారు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధవరపు శ్రీరామ రావు గారు పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజన్న గారు మరియు ఇతర ప్రజాప్రతినిధులు తెరాసా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త



## కేసీఆర్ దేశ రాజకీయాల్లోనూ రాణించాలి

మంచిర్యాల, ప్రభాతవార్త :



జమ్మూలోని వైష్ణోదేవి ఆలయాన్ని దర్శించిన పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు దేశ రాజకీయాల్లో రాణించడమే కాకుండా భారత దేశాన్ని ప్రపంచానికి దిక్సూచిగా నిలపాలని ప్రత్యేక పూజలు తన పాలన దక్షతతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా మలిచిన సీఎం కేసీఆర్ గారు దేశ రాజకీయాల్లోనూ రాణించాలని వైష్ణోదేవిని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావులు ప్రార్థించారు. శుక్రవారం జమ్మూలోని హిమాలయాల్లో ఉన్న వైష్ణోదేవి ఆలయాన్ని వారు దర్శించుకుని ఈ మేరకు ప్రత్యేక పూజలు చేశారు. దేశ రాజకీయాల్లో రాణించడమే కాకుండా భారతదేశాన్ని ప్రపంచానికి దిక్సూచిగా నిలవాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నారు.

## వాగేశ్వరి కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించిన వాగేశ్వరి కళాశాల యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, ఫ్రెషర్స్ డే ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణం అంతా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో కోలాహలంగా మారింది. విద్యార్థులు అంతా ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పలువురు వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతీ వ్యక్తి జీవితంలో కళాశాల అనేది ఎంతో నేర్పిస్తుందని భవితకు బంగారు బాటలు వేసుకునేందుకు అనువైన వేదిక కళాశాల మాత్రమేనని, కావున విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత లక్ష్యాలతో విజయం దిశగా పయణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అప్పని లక్ష్మణ్, డైరెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, మహేందర్, సాగర్, తిరుపతి నరేష్, సాగర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో దుర్గామాత పూజలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని గోదావరి రోడ్డులో దుర్గామాత మండపం వద్ద నేడు శుక్రవారం రోజున కుంకుమ పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల మద్య మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విజయదశమి పండుగకు ముందు తొమ్మది రోజులు దుర్గాదేవి అమ్మవారిని ప్రతిష్ట గావించి, విజయదశమిని జరుపుకుంటాము. ఈ పండుగను ప్రధాన పండుగగా భావిస్తాం. అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ అవతారాల్లో పూజాస్తాం. ఈ తొమ్మిది రోజుల్లో అమ్మవారిని పూజిస్తే పది జన్మల పాపం తొలగిపోతుందని నమ్మకం. ఈ తొమ్మిది రోజుల్లో అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి అమ్మవారి కరుణాకటాక్షాలకై పూజలు చేస్తామని అన్నారు.



# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా ఎస్పి సురేష్‌కుమార్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

సైబర్ నేరాలపై నిత్యం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసిన సైబర్ నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారో వివరిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి పోలీసు అధికారుకలు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి నేరాల నియంత్రణ, పోలీసు దర్యాప్తులపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. జూలై నెలలో భాగంగా ఎస్‌హెచ్‌ఓ ఫంక్షనల్ వర్టికల్, కమ్యూనిటి పోలీసింగ్ ఫంక్షనల్ వర్టికల్‌లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని దీనికి గాను జిల్లా పోలీసు అధికారుల పనితీరును అభినందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు



భద్రత విషయంలోఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యంగా నిషేదిత మత్తు పదార్థాల విషయంలో ప్రత్యేక దృష్టి కనబర్చాలని ఆదేశించారు. పోలీసులు ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా కృషిచేయాలని పేర్కొన్నారు. కేసుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, వారి ఆవశ్యకత గురించి వ్యాపారస్థులకు, పట్టణ ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, అదనపు ఎస్పీ ఏఆర్ భీంరావు, డీఎస్పిలు శ్రీనివాస్, కరుణాకర్, డీసిఆర్‌బి డిఎస్పి నాగేందర్, సీఐలు,ఎస్‌ఐలు, ఐటికోర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై దృష్టి సారించాలి

**- మండలంలో అదనపు కలెక్టర్ సుడిగాలి పర్యటన**

కెరమెరి,ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రతపై దృష్టిసారించాలని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. మండలంలోని శుక్రవారం పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రత్యేక తనిఖీలు చేశారు. మండలంలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి టీచర్లకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, కెరమెరి-1 అంగన్‌వాడీ కేంద్రంలోని స్టోర్‌రూంని పరిశీలించారు. స్టోర్ రూంలో ఉన్న అవసరం లేని సామాగ్రిని వెంటనే తొలగించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదేశించారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం పరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల్లోనే ఉంచాలని, బాలామృతం ప్యాకెట్లు రంధ్రాలు పడి ఉండడం వల్ల అంగన్‌వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలు తినే ఆహారప్యాకెట్లకు ఎలుకలు రంధ్రాలు చేయడం చూసి అంగన్‌వాడీ టీచర్‌పై అసంతృప్తి



వ్యక్తం చేశారు. పౌష్టికాహారం అందించే విషయంలో పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. కెరమెరి రెండవ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరుపై అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మురికి కాలువ నిల్వ ఉండడంతో కాలువలో పేరుకుపోయిన బురదను తొలగించాలని త్రాగునీటి సమస్యపై అంగన్వాడీ టీచర్ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కెరమెరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న అదనపు గదుల పనులను పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెందూర్ మో తిరాం, డాక్టర్ వెంకటేష్, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉత్తమ్‌నాయక్, సర్పంచ్‌లు జానేశ్వర్, జగన్నాథ్‌రావు, ఉప సర్పంచ్‌లు రిజ్వాన్, నిసార్ హైమద్, పంచాయతీరాజ్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిక్షణలో నేర్చుకున్న విషయాలను విధిగా పాటించాలి

*** రిజినల్ లెవల్ కోఆర్డినేటర్ పుష్పల, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ మహమూద్**

*** గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిశుభ్రతపై ముగిసిన నాలుగు రోజుల శిక్షణ**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలంలోని మైనార్టీ గురుకల పాఠశాలలో ఆశ్రమ, గురుకుల, జ్యోతిబాపులే, కస్తూర్బా, యూఆర్‌ఎస్, ఆదర్శ పాఠశాలల సిబ్బందికి నాలుగు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. శుక్రవారం ఆయా పాఠశాలల ప్రిన్సిపల్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి రీజినల్ లెవల్ కోఆర్టినేటర్ పుష్పలత, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ మహమూద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల శిక్షణ నిర్వహించడం జరిగిందని మొదటి రోజు 200 మంది హెడ్ కుక్కులు, అసిస్టెంట్ కుక్కులు, రెండో రోజు 95 మంది డిప్యూటి వార్డెన్‌లు, వార్డెన్‌లు, మూడో రోజు 47 మంది ఏఎన్‌ఎంలు, నాల్గవ రోజు 74 మంది ప్రిన్సిపల్‌లు , ప్రదానోపాధ్యాలు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారని వీరికి శిక్షకులు ఎంఎ జబ్బార్ కలుషిత ఆహారం ఏ విధంగా జరుగుందో అనే దానిపై క్షుణంగా వివరించారు. ముఖ్యంగా ఆహారం తక్కువ నాణ్యత గల ఆహార పదార్థాలు, కలుషిత నీరు,శుభ్రత లేకపోవడం, శుభ్రతపైన తగిన అవగాహన సిబ్బందికి లేకపోవడం, తదితర కారణాల వల్ల ఆహారం కలుషితం అవుతుందని శిక్షణలో వివరించారు. అదే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ పుష్పలత శిక్షణ ఇచ్చారు. ఆహార పదార్థాలు మరియు వాటిని వాడేటప్పుడు పదార్థాల యొక్క అగ్మార్క్ చూడడం, గడువు తేదిని చూసి వాడడం, కూరగాయలు, ఆహార పదార్థాలను ఏ విధంగా జాగ్రత్త తీసుకోవాలో జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి వివరించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు మరియు వ్యాధులు వచ్చినప్పుడు చేసేటటువంటి ప్రథమ చికిత్స ఆ తర్వాత సరైన సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలింపు, మానసికంగా విద్యార్థులకు ఏ విధంగా సపోర్టుగా ఉండాలో డిప్యూటి డీఎంహెచ్‌ఓ సీతారాం, హెల్త్ ఆఫీసర్‌లు వెంకటేశ్వర్లు, సునిత వివరించారు. గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో ఒక కుటుంబ మాదిరిగా మానసికంగా కలిసి ఉండాలని అప్పుడే విద్యాలయాల్లో మంచి విద్య అందుతుందని కోఆర్డినేటర్ సత్తయ్య, జంబోజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల బాలుర -1 ప్రిన్సిపల్ షగుప్తా, వార్డెన్ రవిచంద్ర, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## గ్రామాల్లో సంబురంగా బతుకమ్మ ఆటపాట

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లోని మహిళలు, యువతులు ప్రత్యేక పూజలు చేసి , బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడి పాడుతున్నారు. మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ పాటలకు అనుగుణంగా చప్పట్లు కొడుతూ, కోలాటం ఆడుతూ బతుకమ్మను ఆడుతున్నారు. తీరొక్క పూజలతో బతుకమ్మలను పేర్చి ఆటా పాటలతో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతుండడంతో గ్రామాల్లో ఎక్కడ చేసినా సందడి నెలకొంటుంది. మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో గురువారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ బతుకమ్మ కానుకగా అందించిన ఒకే రకమైన చీరలతో బతుకమ్మ ఆడి సందడి చేస్తు ఆకట్టుకున్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్‌గా రమేష్



తిర్యాని,ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా కో కోఆర్డినేటర్‌గా తిర్యాని మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి రమేష్‌ను కాంగ్రేస్ పార్టీ అధిష్ఠానం నియమించినట్లు జిల్లా కాంగ్రేస్ పార్టీ సీనీయర్ నాయకులు జువ్వాజి అనీల్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం సోషల్ మీడియా కో కోఆర్డినేటర్‌గా నియామాకం అయిన కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనకు ఈ అవకాశం కల్పించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు.

## వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

నాణ్యమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వీఆర్‌ఏలు 68 రోజులుగా చేస్తున్న నిరహార దీక్షకు పీడీఎస్‌యూ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం నుండి ఏ చిన్న పని కావాలన్న, ఎటువంటి వంటి కార్యక్రమాలు చేపట్టాలన్న వీఆర్‌ఏల పాత్ర ముఖ్యంగా ఉంటుందని తెలిపారు. గత కొన్ని రోజులుగా డిమాండ్లు పరిష్కరించాలని నివరధిక సమ్మెను చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారిని పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్‌ఏలను దృష్టిలో ఉంచుకుని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అజయ్, విలాస్, వీఆర్‌ఏలు సాయికిరణ్, శారధ, గురు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్

# హమాలీలకు దసరా బోనస్ అందించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా పౌర సరఫరాల సంస్థలో పని చేస్తున్న హమాలీలకు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ శుక్రవారం తన ఛాంబర్‌లో దసరా బోనస్ అందించారు. జిల్లా పౌర సరఫరాల సంస్థలోని మూడు మండల స్థాయి స్టాక్ పాయింట్లలో పని చేసే 80 మంది హమాలీలకు, ముగ్గురు స్వీపర్లకు మొత్తం 83 మందికి ఒకరికి 6,200 రూపాయల చొప్పున మొత్తం 5,14,600 రూపాయల దసరా బోనస్‌ను అదనపు కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా హమాలీలకు అదనపు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులున్నారు.



## సర్వే నెంబర్ల వారీగా రైతులు పండిస్తున్న పంటల ఉత్పత్తి అంచనా సిద్ధం చేయాలి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రెవెన్యూ మ్యాప్ ప్రకారం ఉన్న సర్వే నెంబర్‌ల వారీగా భూమి హద్దులను, ఆ భూముల్లో పండిస్తున్న పంటల అంచనాలు ఖచ్చితత్వంతో తయారు చేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సంబంధిత అధికారులకు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ పంట కోట ప్రయోగాల నిర్వహణ పద్ధతులపై ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న భూముల యొక్క హద్దులపై రెవెన్యూ మ్యాప్ ప్రకారం అవగాహన కలిగి ఉండి, తమకు కేటాయించిన పరిధిలో రైతులు ఏ పంటలను పండిస్తున్నారు.. ఎవరు పండించటం లేదో తెలిసి ఉండాలని, క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలన చేసి పండిస్తున్న పంట వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 2016 సంవత్సరంలో వానాకాలంలో 2.04లక్షల ఎకరాల సాగు నుంచి ప్రస్తుతం 2.86 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగిందని, భవిష్యత్‌లో మరో 30వేల విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి తదితరులున్నారు.

# పర్యవేక్షణకు సాంకేతికత మేళవిస్తే పారదర్శకత

**- జిల్లా సంక్షేమ అధికారి సబిత**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ సెంటర్‌లో పనితీరు పర్యవేక్షణలో ఆధునిక సాంకేతికత విప్లవంను కూడా మేళవిస్తే పారదర్శకత పెరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి కె.సబిత అన్నారు. కరీంనగర్‌లోని స్వశక్తి కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన ఐసిడిఎస్ పర్యవేక్షకుల శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. జగిత్యాల, కరీంనగర్ జిల్లాలోని ఐసిడిఎస్ పర్యవేక్షకులకు రెండు రోజుల అంగన్‌వాడీ అప్లికేషన్ శిక్షణ ముగిసింది. ఈ సంధర్బంగా శిక్షణ ప్రారంభిస్తూ సబిత మాట్లాడుతూ ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలు జియోట్యాగింగ్ చేయబడినాయన్నారు. ఆన్‌లైన్‌లో అంగన్‌వాడీ టీచర్లు అన్ని రకాల రిజిస్టర్లు నిర్వహిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. పర్యవేక్షణలో గుణాత్మకమైన సత్ఫలితాలు కొత్తగా అనుసరించే విధానంతో వస్తాయని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో చివరి లబ్దిదారులకు సేవలు అందించే విషయంలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయగలమని చెప్పారు. పర్యవేక్షణాధికారి మొక్కుబడిగా సెంటర్ వెళ్లి రావడం ఇక చెల్లదన్నారు. సెంటర్‌ను కూలంకషంగా సమీక్షించడానికి వీలవుతుందని ఆమె చెప్పారు. సమావేశంలో హైదరాబాద్ నుంచి వచ్చిన ఐటి టీం సభ్యులు నీలేష్ మిలన్, సిడిపిఓలు అరవింద సరస్వతి, తిరుమల, వీరలక్ష్మి, నర్సింగ్ భాగ్యలక్ష్మి, మణి చైతన్య, లక్ష్మి ప్రసన్న, పోషణ్ అభియాన్ సాంకేతిక సిబ్బంది, ప్రవీణ్ రుమెల్లా తదితరులున్నారు.

# నాలుగు రోజుల పాటు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని మైనారిటీ జూనియర్ బాలికల కళాశాలలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, జనరల్ రెసిడెన్షియల్ స్కూల్స్, కెజిబివి, మోడల్ స్కూల్స్, వసతి గృహాలలో వివిధ క్యాటగిరిలకు సంబంధించిన ఉద్యోగులకు నాలుగు రోజుల పాటు ఫుడ్ పాయిజనింగ్ కేసుల గురించి ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయాన్ని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేరాజ్ మహమ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో అన్ని విద్యా సంస్థల నుంచి 91 మంది కుకింగ్ స్టాఫ్, 76 మంది వార్డెన్‌లు, 39 మంది స్టాఫ్ నర్స్‌లు, 60 మంది ప్రిన్సిపాల్స్ హాజరయ్యారని తెలిపారు. వారితోపాటు ఈ కార్యమ్రంలో జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా బీసీ వెలే ఫ్ర్ అధికారి రంగారెడ్డి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, హెల్త్ ఎడ్యూకేటర్, రీజనల్ లెవెల్ కో ఆర్డినేటర్, విజిలెన్స్ ఆఫీసర్స్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ తదితరులున్నారు.



# జాతీయ క్రీడల్లో పాల్గొనడం అదృష్టం

**- మహేందర్‌ను అభినందించిన ఎంపి సంజయ్**



**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** దేశంలో ఒక మినీ ఒలంపిక్స్ తరహాలో పోటీలు జరిగే జాతీయ క్రీడల్లో పాల్గొనడం ఎంతో అదృష్టమని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ కుమార్ అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో జరుగుతున్న 36వ జాతీయ క్రీడల్లో భాగంగా జూడో క్రీడలో తెలంగాణ రాష్ట్ర జూడో జట్టుకు కోచ్ కం మేనేజర్‌గా వ్యవహరిస్తున్న సిలివేరి మహేందర్‌ను ఆయన శుక్రవారం కరీంనగర్‌లో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జట్టు క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. జాతీయ క్రీడల్లో సత్తా చాటి పతకంతో తిరిగి రావాలని సూచించారు. రాష్ట్ర జూడో సంఘం ఉపాధ్యక్షుడు, మానేరు విద్యాసంస్థల అదినేత కడారి అనంతరెడ్డి, రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**చందుర్తి, ప్రభాతవార్త :** గ్రామాల్లోని దేవీ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతకు శుక్రవారం ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతీఒక్కరూ భక్తిభావంతో ముందుకు సాగాలని, దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఎస్పీ రాహుల్ హెగ్డేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీలత, జడ్పీటీసీ నాగం కుమార్, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, సర్పంచ్ లక్ష్మినారాయణ, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వయోవృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోకుండా వేధింపులకు గురిచేస్తే వారు శిక్షార్హులవుతారని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. శుక్రవారం జిల్లా సీనియర్ సీటిజన్స్ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సీటిజన్స్ అసోసియోషన్ సహకారంతో శనివారం జరుగనున్న అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం సందర్బంగా సీనియర్ సీటిజన్స్ వాక్ దాన్ కార్యక్రమాన్ని స్థానిక వివేకానంద స్టేడియంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల వయోవృద్దుల సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ వాక్ దాన్ కార్యక్రమంలో పాల్గొంటున్న సీనియర్ సిటిజన్స్‌ను అభినందించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్దుల రక్షణకు ప్రత్యేక చట్టం ఉన్నట్లు చాలా మందికి తెలియదని, అందుకోసమే ఈ వాక్ దాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రవి ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే నిరాదరణకు గురవుతున్న వృద్దుల కేసుల పరిష్కారంలో జగిత్యాల జిల్లా నెంబర్ వన్‌గా నిలిచిందని, వృద్దుల కోసం ప్రభుత్వం తరపున కోటి రూపాయలు నిధులతో జిల్లా కేంద్రంలోని తారక్ రామా నగర్లో వృద్దాశ్రమ ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రి కొప్పుల ఈశ్వర్ తమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి నరేష్ మాట్లాడుతూ శుక్రవారం జరిగే అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ఉపాధ్యాక్షులు బోల్లం విజయ్, కోశాధికారి వెలుముల ప్రకాష్, ఎండి యాకూబ్, పిసి హన్మంత్‌రెడ్డి, రఘుపతి, సింగం గంగాధర్, ప్రతినిధులు గంగరాజం, సత్యనారాయణ దేవేంధర్ రావు, శ్యాంసుందర్, రమణ, రాజేశ్వర్‌రావు, రవీంధర్, ఎఫ్ఆర్ఓలు కోండయ్య, తిరుపతి, చంద్రమోహన్, హరీష్, సీనియర్ సిటిజన్స్ జిల్లా, డివిజన్ నియోజకవర్గ ప్రతినిధులు, అంగన్వాడి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో 128శాతం బొగ్గు ఉత్పత్తి

**- వివరాలను వెల్లడించిన ఆర్జీ 1 జిఎం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియా నుంచి సెప్టెంబర్ మాసంలో 2,89,134 టన్నులకు గాను 3,70,881 టన్నులతో 128శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం కల్వల నారాయణ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. జిడికె 1, 3వ గని నుంచి 12,428 టన్నులకు గాను 63శాతం, జిడికె 2, 2ఎ గని నుంచి 19,127 టన్నులకు గాను 85శాతం, జిడికె 11వ ఇంక్లయిన్ గని నుంచి 63,232 టన్నులతో 86శాతం, జిడికె 5 ఓసిపి నుంచి 2,76,094 టన్నలతో 160శాతం బొగ్గు ఉత్పత్తి తీసినట్లు ఆయన వివరించారు. కాగా అత్యధికంగా ఓసిపి 5 నూతన ప్రాజెక్ట్ నుంచి 160శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం విశేషం. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, ఓసిపి 5 పివో చంద్రశేఖర్, ఏజెంట్ బానోతు వెంకన్న, డిజిఎం సివిల్ నవీన్, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, పర్సనల్ మెనేజర్ సలీం, సేవా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.